# హాకీ క్రీడా మాంత్రికుడు

## మేజర్ ధ్యాన్‌చంద్



నడిమల గంగాధర రెడ్డి

# హాకీ క్రీడా మాంత్రికుడు

# మేజర్ ధ్యాన్‌చంద్




నడమల గంగాధర రెడ్డి

లెక్చరర్ ఇన్ లైబ్రరీ సైన్స్

రాయలసీమ కాలేజి ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్

ప్రొద్దుటూరు- 516362



## నవరత్న బుక్ హౌస్

రహిమాన్ వీధి, అరండల్ పేట, విజయవాడ - 520 002

**హాకీ క్రీడా మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్**

సంకలన కర్త

**నడమల గంగాధరరెడ్డి**

ప్రచురణ హక్కులు

**నవరత్న బుక్ హౌస్**

విజయవాడ–520002

టైప్ సెట్టింగ్

**గుడ్‌న్యూస్ గ్రాఫిక్స్,**

విజయవాడ–520002.

వెల 70–00

ప్రింటర్స్

**శ్రీ చైతన్య ఆఫ్‌సెట్ ప్రింటర్స్**

విజయవాడ–2

# కృతజ్ఞతాభివందనములు



దేశానికి రత్నాంల్లాంటి వ్యాయామ ఉపాధ్యాయులను అందచేస్తున్నటువంటి రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ వ్యవస్థాపకులు,వైద్యులు,అడ్వకేట్, కార్మికనాయకులు, రాజకీయవేత్త, మరియు ప్రముఖ సాహితీవేత్త

శ్రీ.డా॥యం.వి.రమణారెడ్డి గారికి





**రాయలసీమ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్**

**సెక్రటరీ శ్రీసి.రామసుధాకరరెడ్డిగారికి ప్రిన్సిపాల్ డా॥ బి. రవిశంకర్ గారికి**



**అడ్వైజర్, శ్రీ.పల్లె భాస్కర్ రెడ్డి గారికి**

**యన్.ఐ.యస్.సర్టిఫికెట్ ఇన్ హాకీ**

**ఇతర అధ్యాపక సిబ్బందికి, విద్యార్థులకు, మరియు మంచి ఫోటోగ్రఫీ సహకారం అందచేసిన వ్యాయామ విద్య పరిశోధకులు శ్రీ పి.రాజసింహ గారికి**

**రచయిత సర్వదా కృతజ్ఞుడు**

RAYALASEEMA COLLEGE OF PHYSICAL EDUCATION
Rayavaram,PRODDATUR-516 360
KADAPA (DIST), ANDHRA PRADESH

NADAMALA GANGADHARA REDDY
M.Sc.,B.Ed.,M.L.I.Sc.,
Sr.Lectuter in Library Science

PRODDATUR
Date: 12-05-'08

# ముందుమాట



భారతదేశమునకు ఒలింపిక్స్ నందు హాకీ క్రీడలో బంగారు పతకాలను గెలుచుకొనివచ్చి, హాకీని జాతీయ క్రీడగా అభివృద్ధి చేసేందుకు విశేషంగా కృషి చేసిన వారిలో ముఖ్యులు మేజర్ ధ్యాన్ చంద్. చందమామ (చాంద్) పండు వెన్నెల్లో హాకీని అమితమైన ఆసక్తితో, ప్రేమతో ఆడేవారు కావడంతో అతనిని ముద్దుగా మనం 'ధ్యాన్ చంద్' అని పిలుస్తే, ఆటలో హాకీస్టిక్‌తో ఆడే తీరుకు మంత్రముగ్ధులైన ప్రేక్షకులు 'హాకీ క్రీడా మాంత్రికుడి'గా అభివర్ణించడం వెనుక ధ్యాన్ చంద్‌కు హాకీ క్రీడపై గల విశేష ప్రతిభను తెలుపుతాయి. " మీ హాకీస్టిక్ దగ్గరే బాల్ వుంటుంది, మీరు ఉపయోగించే హాకీస్టిక్‌లో అయస్కాంతం లాంటిది ఎదో వున్నట్లుంది" అని కొందరు,"మీరు క్రికెట్‌లో రన్స్ చేసినట్లుగా హాకీలో గోల్స్ వేస్తున్నారు" అని ఇంకొందరు, "మీరు మా దేశానికి వస్తే మంచి ఉద్యోగం , హోదా కల్పిస్తాం, మా దేశం తరుపున ఆడండి" అని అడాల్ఫ్ హిట్లర్ సైతం పిలిచినప్పటికి "లేదు, నేను భారతీయున్ని,నేను నా దేశం తరుపున మాత్రమే ఆడుతానని" అని చెప్పి దేశభక్తిని చాటుకొన్న మహోన్నత హాకీ క్రీడాకారుడి జీవిత చరిత్ర క్రీడా స్ఫూర్తిని పెంపొందించగలదని ఆశిస్తూ..... క్రీడాభివందనములతో

(నడమల గంగాధర రెడ్డి)

# విషయసూచిక
## (CONTENTS)

1. పరిచయం
(Introduction)
2. జననం – కుటుంబము
(Birth and Family)
3. ప్రాథమిక విద్య – బాల్యం
(Primary Education -Childhood)
4. మిలిటరీలో సిపాయిగా చేరడం
(Joins as a Sepoy in Military)
5. ధ్యాన్‌సింగ్ ధ్యాన్‌చంద్‌గా మారడం
(Nicknamed as Dhyanchand)
6. మిలిటరీ హాకీ టోర్నమెంట్స్‌లో ధ్యాన్‌చంద్ ప్రతిభ
(Excellence in Military hockey tournaments)
7. ధ్యాన్‌చంద్ హాకీ మాంత్రికుడుగా గుర్తింపు పొందడం
(Named as Hockey wizard)
8. న్యూజిలాండ్ పర్యటన
(Participation in New zealand tour)
9. జాతీయ ఇంటర్ – ప్రావిన్సియల్ టోర్నమెంట్
(Participation in National inter-provincial tournament)
10. 1928 ఆమ్‌స్టర్ డామ్ ఒలంపిక్స్
(Excelence in 1928 Amsterdam Olympics)

11. 1932 లాస్‌ఏంజెల్స్ ఒలంపిక్స్

(Excellence in 1932 Los angels Olympics)

12. 1936 బెర్లిన్ ఒలింపిక్స్‌లో కెప్టెన్‌గా ధ్యాన్‌చంద్

(As a caption to 1936 Berlin Olympics)

13. జాతీయ హాకీ టోర్నమెంట్స్

(Participation in National tournaments)

14. అంతర్జాతీయ హాకీ పర్యటనలు

(Participation in International hockey tours)

15. ఆర్మీలో మేజర్ హోదా పొందడం

( Becoming a Major in Indian Army)

16. పాటియాలలో హాకీ చీఫ్ కోచ్‌గా ధ్యాన్‌చంద్

(As a chief hockey coach at Patiala)

17. ధ్యాన్‌చంద్ వ్యక్తిగత అభిప్రాయాలు

(His Openion)

18. ప్రభుత్వ గుర్తింపు - ఆధరణ

(Indian Government recognition - Awards)

19. మరణం

(Death)

20. ధ్యాన్‌చంద్ జీవిత విశేషాల సూచి


(His hockey career index)

20. ధ్యాన్‌చంద్ క్రీడా అవార్డులు- గ్రహీతలు

(Dhyan chand sports award holders)

22. ఒలింపిక్స్ నందు భారత్ హాకీ టీం పొందిన పతకాల పట్టిక (Olympic medals table in hockey)

# 1. పరిచయం



భారత జాతీయ క్రీడ ఏది? అనగానే వెంటనే గుర్తొచ్చే క్రీడే "హాకీ". అలాగే హాకీ క్రీడామాంత్రికుడు ఎవరు? అని అడిగిన వెంటనే గుర్తుకు వచ్చే వ్యక్తే "ధ్యాన్‌చంద్". వృత్తి పరంగా సిపాయిగా, ప్రవృత్తి రీత్యా మంచి హాకీ క్రీడాకారునిగా కీర్తి కెక్కిన ఆయన అసలు పేరు "ధ్యాన్‌సింగ్", అయితే ఆర్మీలో సిపాయిగా పని చేస్తున్న రోజుల్లో పగటి పూట హాకీని ప్రాక్టీసు చేసేందుకు సమయం దొరికేదు కాదు. దానితో రాత్రులలో ఆయన హాకీని ప్రాక్టీసు చేస్తుండేవాడు. అది చూసిన ఆయన కోచ్ బొలెతివారి గారు, బ్రిటీష్ ఆఫీసర్లు ఆయనను ముద్దుగా "ధ్యాన్‌చంద్" (హిందీలో చాంద్ అనగా చందమామ) అని పిలువనారంభించారు. తరువాత ఒకసారి పంజాబ్ ఆర్మీటోర్నమెంట్ ఫైనల్‌లో ఓడిపోబోతున్న తమ జట్టును చివరి నిమిషాలల్లో అత్యంత అద్భుతంగా వరుసగా మూడు గోల్స్ వేసి గెలిపించేలా చేసిన ఆయన ఆటతీరును చూసి ముగ్ధులైన ప్రజలు ఆయనను 'హాకీ క్రీడామాంత్రికుడు' అని పొగిడారు. ధ్యాన్‌చంద్ వరుసగా

మూడుసార్లు ఒలంపిక్స్‌లో భారత హాకీ జట్టు తరుపున పాల్గొని తన ప్రతిభతో భారత్‌కు మూడు స్వర్ణపతకాలను సాధించిపెట్టాడు. అందులో 1936 బెర్లిన్ ఒలంపిక్స్‌లో కెప్టెన్‌గా భారత హాకీజట్టుకు సారధ్యం వహించాడు. అక్కడ ఆయన క్రీడా నైపుణ్యమును మెచ్చి జర్మన్ నియంత అడాల్ఫ్ హిట్లర్ వారి దేశంలో అత్యున్నత పదవిని ఆశచూపి ధ్యాన్‌చంద్‌ను తమ దేశానికి రమ్మని, ఆడమని ఆహ్వానించాడు. ఆహ్వానాన్ని ఆయన సున్నితంగా తిరస్కరించాడు. ఎల్లప్పుడు భారతదేశపు మూడు రంగుల జెండా క్రీడల్లో స్వర్ణ పథకాలతో ఆకాశంలో ఎగురుతూ వుండాలనేది ఆయన కోరిక. మీరు క్రికెట్‌లో పరుగులు తీసినంతసులువుగా హాకీలో గోల్స్ వేస్తున్నారే! అని ఆయన ఆటను చూసి ఆశ్చర్యంతోపాటు తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు ప్రముఖ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మన్. ధ్యాన్‌చంద్ హాకీ కెరీర్‌లో దాదాపు వెయ్యిగోల్స్ చేశాడు. హాకీ క్రీడలో విశేష ప్రతిభ కనబరచిన ఆయనకు భారత ప్రభుత్వం 1956 సం॥లో పద్మభూషన్ అవార్డుతో సత్కరించింది. ఆయన యొక్క జీవితచరిత్ర "దిగోల్" అనే పేరుతో ప్రచురించబడినది. అలాగే ఆయన మరణాంతరము భారతీయ పోస్టల్ శాఖ వారు ఆయన ఫోటోగల తపాల బిల్లను విడుదల చేశారు. ధ్యాన్‌చంద్ జయంతినే భారత జాతీయ క్రీడాదినోత్సవముగా జరుపుకుంటున్నాము. ఆరోజు ఆయన పేరు మీద ధ్యాన్‌చంద్ క్రీడా అవార్డులు కూడా అందజేస్తున్నారు. ధ్యాన్‌చంద్ బాగా ఇష్టపడి ఆడే హాకీక్రీడ భారతదేశానికి జాతీయ క్రీడగా గుర్తించడం జరిగింది. ఇప్పటి వరకు భారత్ ఎనిమిది సార్లు ఒలంపిక్స్‌లో బంగారు పతకాలను, ఒకసారి రజత పతకమును, రెండుసార్లు కాంస్య పతకాలను సాధించడం జరిగింది. భవిష్యత్తులో మరిన్ని పతకాలను గెలవాలన్నది ధ్యాన్‌చంద్ ఆకాంక్ష.

## 2. జననం మరియు కుటుంబము

మేజర్ ధ్యానచంద్ 1905వ సంవత్సరము ఆగష్టు 29వ తేదీన రాజపుత్రుల వంశములో అలహాబాద్ నందు జన్మించారు. ఇతని తండ్రి సోమేశ్వర్ దత్‌సింగ్‌కు గల ముగ్గురు కుమారులలో ధ్యాన్‌చంద్ రెండవ కుమారుడు. మొదటి కుమారుడు మూల్‌సింగ్, మూడవ కుమారుడు రూప్‌సింగ్. ధ్యాన్‌చంద్‌కు తమ తల్లిదండ్రులు పెట్టిన అసలు పేరు "ధ్యాన్‌సింగ్" తండ్రి వృత్తిరీత్యా భారతదేశమును పాలించే బ్రిటీష్ ఇండియా ఆర్మీలో సుభేదారునిగా పని చేసేవాడు.

ధ్యాన్‌చంద్ తండ్రిది మధ్యతరగతి కుటుంబము కావడంతో చాలిచాలని జీతముతో అవస్థలు పడేవారు. అప్పట్లో బ్రిటీష్‌వారు భారతీయ సిపాయిలకు విరామసమయంలో ఆడుకొనేందుకు వీలుగా హాకీని ప్రవేశపెట్టారు. దీంతో ఆర్మీలో పని చేస్తున్న తన తండ్రి హాకీలో మంచి నైపుణ్యం సంపాందించడమే కాకుండా ఆర్మీలో జరుగుతున్న హాకీ పోటీలలో పాల్గొనేవాడు. వృత్తిరీత్యా కలిగిన అనేక బదిలీల అనంతరము బ్రిటీష్ ప్రభుత్వం తన తండ్రికి ఝాన్సీ నందు ఇంటికి గాను కేటాయించిన కొద్దిపాటి స్థలములో ఆయన కుటుంబం స్థిరనివాసము ఏర్పరచుకొంది. అక్కడే ముగ్గురు పిల్లలు పెరిగి పెద్దవారయ్యారు.

## 3. ప్రాథమిక విద్య – బాల్యం

ధ్యాన్‌చంద్ తండ్రికి ఆర్మీనందు తరచుగా బదిలీలు రావడంతో కుటుంబము పలుచోట్లకు మారుతూ వుండటం జరిగింది. దీంతో ధ్యాన్‌చంద్‌కు చదువుపై ఏకాగ్రత కుదరలేదు. అయినా ఆరవతరగతి వరకు పాఠశాలకు వెళ్ళి ప్రాథమిక విద్యను పూర్తి చేశాడు. తరువాత కుటుంబము యొక్క ఆర్థిక ఇబ్బందుల వల్ల తన తండ్రి ఆర్మీలో సిపాయిగా చేరమని ప్రోత్సహించాడు, దీనితో పై చదువులపై ఆశలు పూర్తిగా వదులుకొన్నాడు.

అప్పట్లో తన తండ్రి ఆర్మీలో మంచి హాకీ క్రీడాకారుడు కావడంతో తన తండ్రి ఆటను గమనించి ధ్యాన్‌చంద్ హాకీ క్రీడపై ఆసక్తిని చూపాడు. తాను స్కూలుకు వెళ్ళే సమయంలో తాటిచెట్టు మట్టలతో హాకీస్టిక్‌ను పనికిరాని పాత గుడ్డలతో బంతిని తయారు చేసుకొని తోటి స్కూలు విద్యార్థులతో బాగా ఆడేవాడు. కొద్దిరోజుల్లోనే వీధుల్లో ఆడే పిల్లల్లో కెల్లా మంచి హాకీ క్రీడాకారునిగా గుర్తింపుపొందాడు. అయితే బాల్యదశలో ధ్యాన్‌చంద్‌కు హాకీ క్రీడాకారునిగా కావడం కంటే ఒక మంచి మల్ల యోదుడుగా కావలనే తపన వుండేది. దానికి తగ్గట్లుగానే బాగా కష్టపడి వ్యాయామాలు చేసి మంచి శరీరధారుడ్యాన్ని పెంపొందించుకొన్నాడు.
ధ్యాన్‌చంద్ 14 సం॥లు వయస్సులో అనుకోకుండా ఒక రోజు తన తండ్రితో కలసి ఆర్మీనందు జరుగుచున్న హాకీ మ్యాచ్‌కు వెళ్ళడం జరిగింది. ఇందులో తన తండ్రి బ్రిటీష్ ఆఫీసర్స్‌తో కలసి ఆడుతున్నాడు. అయితే ఆట ముగింపు సమయానికి ముందు తన తండ్రి ఆడుతున్న టీం రెండు గోల్స్ తేడాతో వెనుకంజలో వుంది. అప్పుడు అక్కడ బ్రిటీష్ ఆఫీసర్స్‌తో కలసి అటను తిలకిస్తున్న ధ్యాన్‌చంద్ తన తండ్రి ఆటతీరును చూస్తూ "నాన్న బాల్‌ను ఇలా పాస్ చెయ్యి, ఇప్పుడు స్వీప్ చెయ్యి, అలాకాదు, ఇలా ఆడు, నీవు సరిగ్గా ఆడటం లేదు. హాకీ స్టిక్ నాకు ఇవ్వు, నీ బదులు నేను ఆడి గెలిపిస్తా మీ టీంని" అంటూ కేకలు వేయసాగాడు. ధ్యాన్‌చంద్ అతని అరుపులకు విసుగెత్తి సహనం కోల్పోయిన బ్రిటీష్ ఆఫీసర్స్ "ఒరేయ్ బాబు, మీ అరుపులు వినడం మా వల్ల కాదు కాని, నీకు ఆటలో ఆడే అవకాశం ఇస్తాం, మొనగాడివైతే వెళ్ళి మీ నాన్నటీంను గెలిపించరా" అని హేళన చేసి జరుగుతున్న ఆటను ఆపి ధ్యాన్‌చంద్‌కు తన తండ్రి హాకీ స్టిక్‌ను ఇచ్చి "అడి గెలిపించు చూద్దాం" అని కోపగిచ్చుకున్నారు.

ధ్యాన్‌చంద్ తన తండ్రి తరపున అటను అద్భుతంగా ఆడి చివరి నిమిషాలలో వరుసగా స్వయంగా మూడు గోల్స్ వేసి ఓడిపోయే జట్టును గెలిపించాడు. దీనితో పిల్లవాడని హేళన చేసిన బ్రిటీష్ ఆఫీసర్స్ అవమానానికి, అశ్చర్యానికి లోనై ధ్యాన్‌చంద్ ఆటతీరును ప్రశంసించారు. తరువాత ధ్యాన్‌చంద్‌కు "ఆర్మీ పిల్లల హాకీ టీం" లో ఆడుకొనేందుకు వీలుగా అవకాశం కల్పించారు. ఆ విధంగా బాల్యం నందే తనకు హాకీలో గల ప్రతిభను ప్రదర్శించి అందరిచేత మన్నలను పొందాడు ధ్యాన్‌చంద్.

## 4. మిలిటరీలో సిపాయిగా చేరడం

ధ్యాన్‌చంద్ 1922వ సంవత్సరములో తన 16వ ఏట ఆర్మీ నందు సిపాయిగా ఢిల్లీలోని బ్రాహ్మణ రెజిమెంట్‌లో చేరాడు. అప్పటి బ్రిటీష్ ప్రభుత్వ కాలములో ఆర్మీలో పని చేస్తున్న భారతీయ సిపాయిలకు విరామ సమయంలో అలసట తీర్చడంతో పాటు వినోదాన్ని కల్గించే క్రీడగా హాకీ మంచి ఆదరణ పొందింది. ధ్యాన్‌చంద్ స్వతహాగా అంతర్ముఖ మనస్తత్వం కలవాడు కావడం వల్ల అందరితో కలుపుగోలుగా వుండేవాడు కాదు. దీనితో ధ్యాన్‌చంద్‌కు ఆర్మీలోని తన పటాలము నందు మిత్రుల సహవాసం తక్కువగా వుండటం చేత, తనకు గల విరామ సమయాన్ని ఎక్కువగా తన కిష్టమైన హాకీ క్రీడను ప్రాక్టీసు చేసుకొనేందుకు ఉపయోగించుకొనేవాడు. ధ్యాన్‌చంద్‌కు హాకీ క్రీడపై గల శ్రద్ధను, ఆటతీరును, నైపుణ్యాన్ని గమనించిన పటాలపు సుబేదారు మేజర్ బోలేతివారి గారు, తనకు గల హాకీ క్రీడ నైపుణ్యాన్ని ఆటలో మెలుకవలను ధ్యాన్‌చంద్‌కు భోదించాడు. అందుకు కృతజ్ఞతగా ధ్యాన్‌చంద్ బోలేతివారిని తన గురువుగా గర్వంగా చెప్పుకున్నాడు. ఇలా అనతికాలంలోనే ధ్యాన్‌చంద్

ఆర్మీలోని పటాలములో అత్యున్నత హాకీ క్రీడాకారునిగా గుర్తింపు పొందాడు.

## 5. ధ్యాన్‌సింగ్ ధ్యాన్‌చంద్ గా మారడం

ఆర్మీలో సిపాయిగా పనిచేస్తున్న ధ్యాన్‌చంద్‌కు వృత్తిరీత్యా పగలు సమయంలో హాకీని ప్రాక్టీసు చేయుటకు సమయం దొరకడం కష్టంగా వుండేది. దీనితో వెన్నెల రాత్రులలో ఆర్మీ క్రీడాప్రాంగనాలలో ప్రాక్టీసు చేస్తుండెడివాడు. ఇది చూచిన బ్రిటీష్ ఆర్మీ ఆఫీసర్స్ మరియు పటాలపు సుబేదారు బోలేతివారి గార్లు, ధ్యాన్‌చంద్ వెన్నెల వేళల్లో హాకీని ప్రాక్టీసు చేస్తున్నాడు కాబట్టి ఇతనిని ధ్యాన్‌సింగ్‌కు బదులు ధ్యాన్‌చంద్ అని ముద్దుగా పిలిచేవారు. హిందీలో చాంద్ అంటే చందమామ. పండు వెన్నెలతో ప్రకాశించే చంద్రుని లాగా తన క్రీడా నైపుణ్యం ధ్యాన్‌చంద్‌కు హాకీలో కీర్తి, ప్రతిష్టలతో వెలుగొందాలని కోచ్ బోలేతివారి గారు భావించారు. తరువాత కాలములో ధ్యాన్‌సింగ్‌ను ధ్యాన్‌చంద్‌గానే అందరూ పిలిచారు. అప్పటి నుండి ధ్యాన్‌చంద్‌కు హాకీ క్రీడపై గల తన ఆసక్తి బట్టి ధ్యాన్‌చంద్ హాకీని ఆడేవాడు అని అనడం కంటే హాకీని ఆరాధించేవాడు అని చెప్పడం బావుంటుంది.

## 6. మిలిటరీ హాకీ టోర్నమెంట్స్‌లో ధ్యాన్‌చంద్ ప్రతిభ

1922 నుండి 1926 సం॥ల మధ్యకాలములో ధ్యానచంద్ తన రేజ్‌మెంట్ తరపున హాకీని ఆడి విశేష ప్రతిభను కనపరచాడు. తాను పనిచేస్తున్న రేజమెంట్ టీమ్ పలు ఆర్మీ టోర్నమెంట్స్‌లను గెలుపొందేలా చేశారు. అందులో మొట్టమొదటి సారిగా ధ్యాన్‌చంద్ తన రేజ్‌మెంట తరపున ఢిల్లీలో జరిగిన యాన్యువల్ మిలిటరీ టోర్నమెంట్‌లో పాల్గొన్నాడు. ఇందులో సెంటర్ – ఫార్వర్డ్ స్థానంలో వుండి అద్భుతంగా ఆడి తన రేజ్‌మెంట్‌ను గెలుపొందేలా చేశాడు. తర్వాత 1923వ

సంవత్సరములో మీరట్‌లో జరిగిన టోర్నమెంట్‌లో అదే సెంటర్ – ఫార్వర్డ్ స్థానంలో ఆడి తమ ఆర్మీ టీమ్‌ను గెలిపించాడు. ఈ విధంగా సెంటర్ – ఫార్వర్డ్ స్థానాన్ని ధ్యాన్‌చంద్ పదిలం చేసుకున్నాడు. ఈ స్థానం నుంచి గోల్స్ చేయాలంటే చాలా కష్టమైన పని, అయితే బాల్‌పైన బాగా అదుపు గల వారికి గోల్స్ చేసే అవకాశం ఎక్కువగా వుంటుంది.





1925 ఆర్మీ హాకీ టోర్నమెంట్‌లో హాకీవిజార్డ్
ధ్యాన్ చంద్

# 7. ధ్యాన్ చంద్ హాకీ మాంత్రికుడుగా గుర్తింపు పొందడం

1925వ సంవత్సరములో ధ్యాన్‌చంద్ తన రేజ్‌మెంట్ తరపున జీలంలో జరుగుతున్న పంజాబ్ ఇండియన్ ఇన్‌ఫాన్‌ట్రీ టోర్నమెంట్‌లో పాల్గొన్నాడు. అందులో ధ్యాన్‌చంద్ టీమ్ ఇంకో మరో నాలుగు నిమిషాలు గడిస్తే ఓడిపోయే స్థితిలో వుంది. అందరు ధ్యాన్‌చంద్ టీమ్ ఓడిపోయిందని దాదాపుగా నిశ్చయించుకున్నారు. అంతలో టీం కమాండర్ ఆఫీసర్ "ధ్యాన్‌చంద్ కమాన్, ఆడు, మనటీం రెండు గోల్స్‌తో వెనకంజలో వుంది, మనం గేలుస్తాం, అలా నీవు చేయగలవు" అంటూ గట్టిగా అరచి ఉత్సాహాన్ని నింపాడు.

అది విన్న ధ్యాన్‌చంద్, ఆటలో తనకు దొరకిన బాల్‌తో ప్రత్యుర్ధులకు అవకాశం ఇవ్వకుండా తన అద్భుత హాకీ స్టిక్ నైపుణ్యంతో మ్యాచ్ చివరి నిమిషాలలో స్వయంగా వరుసగా ఒకటి, రెండు, మూడు అని ఎంచేలోపే మూడు అద్భుత గోల్స్ చేశాడు. ఆసమయంలో ఏమి జరిగిందో అని అటు ప్రేక్షకులకు, ఇటు ప్రత్యర్థులకు అర్థం కాకుండా పోయింది. అందరికీ ఆశ్చర్యం కల్గింది. ఏమిటి ధ్యాన్‌చంద్ తన హాకీ స్టిక్‌కు మంత్రం వేశాడా లేకపోతే బాల్ ఎప్పుడు తన దగ్గర ఎలావుంటుంది, అన్ని గోల్స్ ఎలా చేస్తాడు? అంటూ ప్రేక్షకులు ధ్యాన్‌చంద్ అద్భుత ఆటతీరును, క్రీడా నైపుణ్యానికి, ఎంతగానో మెచ్చుకుంటూ "హాకీ క్రీడా మాంత్రికుడు" గా పొగిడారు.

1926వ సంవత్సరం వరకు ధ్యాన్‌చంద్ హాకీ క్రీడ ఆర్మీ టోర్నమెంట్‌ల వరకే పరిమితమైంది. ఒక వైపు ఉద్యోగ రీత్యా ఆర్మీ సిపాయిగా తన విధులను నిర్వహిస్తూ, మరొక వైపు విరామ సమయాలలో

హాకీ క్రీడను ప్రాక్టీసు చేస్తూ ఆర్మీ జరిగే టోర్నమెంట్స్‌లలో పాల్గొనాలంటే చాలా కష్టంగా వుండేదని, ఒకొక్కసారి ఆర్మీలో హాకీ ప్రాక్టీసుకు సమయం కూడా వుండేదికాదని చాలా భాదపడ్డాడు. ఒక వైపు సిపాయి వృత్తిని, మరొక వైపు హాకీ క్రీడా ప్రవృత్తి సమానంగా రెండు కళ్ళలాగా చూపిన ఘనత ధ్యాన్‌చంద్‌కే దక్కుతుంది.

## 8. న్యూజిలాండ్ హాకీ పర్యటనలో

1926 సం॥లో మొట్టమొదటి సారిగా ఆర్మీవారు భారతదేశపు హాకీ టీంను న్యూజిలాండ్ పర్యటనకు పంపుటకు ఏర్పాటు చేశారు. హాకీలో భారత్‌కు ఇదే మొదటి విదేశి పర్యటన కావడం విశేషం. ధ్యాన్‌చంద్ అప్పటికే పలురకాల ఆర్మీటోర్మమెంట్స్‌లలో మంచి హాకీ క్రీడాకారుడిగా గుర్తింపు పొందివున్నారు. అయినా కూడా తాను ఒక సాధారణ సిపాయి కావడం, తనకంటే ఎక్కువ మంది ఆర్మీలో సీనియర్ ర్యాంక్ ఆఫీసర్స్ వుండటంలో న్యూజిల్యాండ్ టూర్‌కి తనని ఎంపిక చేయడం చాలా కష్టమే అని భావించాడు. ఒకరోజు ఆర్మీ కమాండర్ ఆఫీసర్ సిఫాయిల అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతూ “మన రేజ్‌మెంట్‌లో నున్న ధ్యాన్‌చంద్‌ను ఆర్మీవారు అతనికి హాకీలో గల ప్రతిభను మాత్రమే గుర్తించి న్యూజిలాండ్ హాకీ పర్యటనకు ఎంపిక చేశారు”. అని ప్రకటించారు. ఈ శుభవార్త విన్న ధ్యాన్‌చంద్ కమాండర్‌కు సెల్యూట్ చేసి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపాడు. తన కోచ్ అయిన బోలెతివారికి కంట ఆనంద బాష్పాలు రాలాయి. తన ప్రియతమ శిష్యుడు అయిన ధ్యాన్‌చంద్ న్యూజిలాండ్ టూర్‌కి ఎంపిక కావడం పట్ల ఆనంద పరవశుడయ్యాడు.

ధ్యాన్‌చంద్ వద్ద తగినంత ధనం లేకపోవడంచేత చివరకు ఆర్మీవారు

సిపాయిలకు ఇచ్చే బట్టలు, బూట్లు, కిట్లతోటే న్యూజిల్యాండ్ టూర్‌కి బయలుదేరాడు. భారత్ హాకీ టీమ్‌లో ఆర్మీ క్రీడాకారులతో పాటు ఇంగ్లడ్ నందు ఉన్నత విద్యను అభ్యసించుచున్న భారతీయ విద్యార్థి క్రీడాకారులు ఉన్నారు. టీమ్‌లోని క్రీడాకారులందరూ భారతదేశపు మొట్టమొదటి విదేశీ పర్యటనలో సమిష్టిగా బాగా ఆడి దేశానికి పేరు, ప్రతిష్ట తీసుకురావాలని కృతనిశ్చయముతో ఉన్నారు. అందరూ కొలంబో నుంచి షిప్‌లో బయలుదేరి దాదాపు 25 రోజుల అనంతరం న్యూజిలాండ్ చేరుకున్నారు.

న్యూజిలాండ్ పర్యటనలో ధ్యాన్‌చంద్ అద్భుతంగా రాణించాడు. అతను ఆడేవిధానాన్ని, డ్రిబ్లింగ్‌ను, హాకీస్టిక్‌తో చేసే విన్యాసాలను చూడాటానికి ప్రజలు ఎగబడ్డారు. ప్రత్యేకించి ధ్యాన్‌చంద్ ఆటతీరును చూడటానికే ప్రజలు వచ్చేవారు. ఈ టూర్‌లో భారత్ టీం మొత్తం 21 మ్యాచ్‌లు ఆడి 18 మ్యాచ్‌లను గెలిచినది. భారత్ టీం మొత్తం సభ్యులు కలసి 192 గోల్స్ చేస్తే అందులో ధ్యాన్‌చంద్ చేసిన గోల్స్ వంద వరకు ఉండటం విశేషం. దీనితో ధ్యాన్‌చంద్ ఒక ప్రముఖ అంతర్జాతీయ హాకీ క్రీడాకారుడిగా ఎదిగాడు.

భారతజట్టు న్యూజిలాండ్ పర్యటనలో విజయ పరంపరలను భారతదేశంలోని పలు పత్రికలు ప్రచురించాయి. ప్రత్యేకించి ధ్యాన్‌చంద్ గురించి వ్రాసి పొగిడాయి. న్యూజిల్యాండ్ భారత హాకీ టీం గెలిచిన ప్రతిచోట అత్యంత ఖరీదైన విందులు, వినోదాలతో ప్రజలు ఏర్పాటు చేశారు. ధ్యాన్‌చంద్‌ను హాకీ హీరో గా ప్రజలు అభినందించారు. సాధారణ సిపాయిలైన క్రీడాకారులు ఖరీదైన విందులు, వినోదాలకు, విదేశీ ప్రజల అనురాగాలకు, అప్యాయతలకు తబ్బిబ్బులయ్యారు. బ్రిటీష్ ఆర్మీ ఆఫీసర్స్ హాకీలో ధ్యాన్‌చంద్ చూపిన ప్రతిభకు మెచ్చి “లాన్స్ నాయక్” పదవికి ఆయనను ప్రమోట్ చేశారు.

# 9. జాతీయ ఇంటర్ - ప్రావిన్సియల్ టోర్నమెంట్

భారత హాకీ సమాఖ్య 1928వ సంవత్సరం ఆమ్‌స్టర్‌డామ్ ఒలపింక్స్‌లో పాల్గొనే భారత హాకీటీమ్‌ను ఎన్నుకొనేటందుకు ఉద్దేశించినదే మొట్టమొదటి జాతీయ ఇంటర్ - ప్రావిన్సియల్ టోర్నమెంట్. దీనిని కలకత్తాలోని కలకత్తా ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో నిర్వహించారు. ఇందులో అపట్లో భారతదేశంలోని ప్రముఖ హాకీ టీమ్‌లైన యునైటెడ్ ప్రావిన్స్‌లు, పంజాబ్, బెంగాల్, రాజపుటన మరియు సెంట్రల్ ప్రావిన్స్‌లు పాల్గొన్నాయి. ఈ టోర్నీలో బాగా ఆడినవారిని ఆమ్‌స్టర్‌డ్యామ్ ఒలంపిక్స్‌కు పంపుతారని తెలియడంతో టోర్నమెంట్‌కు మంచి ఆదరణ లభించింది.

ఆర్మీలో పనిచేస్తున్న ధ్యాన్‌చంద్‌కు యునైటెడ్ ప్రావెన్సియల్ టీమ్ తరపున ఆడే అవకాశం వచ్చింది. అయితే ధ్యాన్‌చంద్‌కు మొదటిసారిగా సాధారణ పౌరులతో కలసి ఆడటం మొదట్లో కొంత ఇబ్బందిగా, కొత్తగా వుండేది. కొన్ని మ్యాచ్‌లు ప్రాక్టీసు చేసిన తర్వాత భయం, బెరుపు లేకుండా అందరితో కలసిపోయి బాగా ఆడాడు. అయినా కూడా హాకీలో పైకి రావాలంటే ఈ టోర్నమెంట్‌లో బాగా ఆడటం మీద ఆధారపడి వుండటం వలన మనస్సులో కొంత భయంగా వుండేది.

అప్పటికే జాతీయ స్థాయిలో ప్రముఖ హాకీ క్రీడాకారులుగా పేరొందిన అబుల్ ముఖర్జీ, గోల్‌కీపర్ బి.సి. బెనర్జీలు యునైటెడ్ ప్రావెన్సీస్ టీము లో వుండటం, ధ్యాన్‌చంద్ కూడా అప్పటికే న్యూజిలాండ్ టూరోతో మంచి గుర్తింపు పొంది వుండటంతో, తాను ఈ టోర్నమెంట్‌లో బాధ్యతాయుతంగా ఆడాలని, ఒలంపిక్స్‌లో పాల్గొనేటందుకు తొలిమెట్టుగా భావించే ఆ టోర్నమెంట్‌ను మొదటి సారిగా జాతీయస్థాయిలో ఇంటర్ - ప్రావిన్సియల్ టోర్నమెంట్‌ను ఆడేందుకు అడుగుపెట్టాడు.



1928 నేషనల్ హాకీ చాంపియన్‌షిప్‌లో....గోల్ వేయబోతున్న ధ్యాన్ చంద్

టోర్నమెంట్‌లో భాగంగా యునైటెడ్ ప్రావిన్సియల్ టీమ్ మొదటి మ్యాచ్‌ని ఫిబ్రవరి 14, 1928న పంజాబ్ టీమ్‌తో తలపడింది. ఇందులో ధ్యాన్‌చంద్ మంచి ఆట నైపుణ్యాన్ని ప్రదర్శించాడు. అయితే చివరి వరకు 3-1 గోల్స్ ఆధిక్యతలో వున్న ధ్యాన్‌చంద్ టీమ్ మ్యాచ్ చివరిలో పంజాబ్ టీమ్ చేసిన 2 గోల్స్‌తో మ్యాచ్ అతి కష్టం మీద డ్రాగా ముగిసినది. ఈ మ్యాచ్‌లో ధ్యాన్‌చంద్ ప్రతిభను గూర్చి వ్రాస్తూ "ద స్టేట్స్‌మెన్ ఆఫ్ కలకత్తా" అను దినపత్రిక యు.పి.టీమ్‌లో సెంటర్ ఫార్వర్డ్ ప్లేయర్‌గా ఆడిన ధ్యాన్‌చంద్ తన యొక్క అటాక్ మరియు హాకీస్టిక్ నైపుణ్యంతో పంజాబ్ టీమ్‌ను ముప్పుతిప్పలు పెట్టారు. ఇతను కచ్చితంగా ఒలంపిక్స్‌కు ఎన్నుకొనే హాకీ టీమ్‌లో స్థానం పొందగలడు అన్న విషయములో సందేజహం లేదు అని పేర్కొంది.

టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ అప్పట్లో జాతీయ స్థాయిలో బలమైన హాకీటీమ్‌గా చెప్పుకొన్న రాజపుతన టీంతో ఫిబ్రవరి 16వ తేదీన జరిగింది. ఈ టోర్నమెంట్‌లో ధ్యాన్‌చంద్ ఆటతీరును తిలకించేటందుకే పెద్ద ఎత్తున ప్రజలు వచ్చారు. యునైటెడ్
ప్రావిన్సియస్ టీం ఉత్సాహంతో ఆటను ప్రారంభించింది. మ్యాచ్ ప్రారంభమైన మొదటి మూడు నిమిషాలలోనే కొట్టిన షాట్ ప్రత్యర్థి హాకీ స్టిక్‌కు తగిలి బలంగా గోల్‌లో పడింది. తరువాత కొద్దిసేపటిలోనే ధ్యాన్‌చంద్ మరో గోల్ చేసి ప్రత్యర్థులపై మానసికంగా విజయం సాధించేటట్లు చేశాడు. ధ్యాన్‌చంద్ గోల్స్‌తో తేరుకోలేని రాజపుతన టీం మ్యాచ్ చివరిలో అతి కష్టము మీద ఒకే ఒక గోల్ చేయగలిగింది.

దీనితో యునైటెడ్ ప్రావిన్సీస్ టీం ఫైనల్‌ను 3-1 గోల్స్ తేడాతో గెలుపొందింది. ఈ విజయానికి ధ్యాన్‌చంద్ ఎలా దోహదపడ్డారో

విషయంపై ద స్టేట్స్‌మెన్ ఆఫ్ కలకత్తా దిన పత్రిక వివరిస్తూ "ధ్యాన్‌చంద్ ఫైనల్ మ్యాచ్‌లో మొదటి 7 నిమిషాలలో చేసిన 2 అద్భుతమైన గోల్స్ తోటి యు.పి.టీం మానసికంగా ముందే గెలిచినట్లైంది. రాజపుతన టీం క్రీడాకారులు ధ్యాన్‌చంద్ వద్దనున్న బాల్‌ను పొందేటందుకు చేసిన ప్రయత్నాలన్ని వ్యర్థమయ్యాయి. బాల్ పూర్తిగా ధ్యాన్‌చంద్ ఆధీనములోకి పోయింది. దీనితో యు.పి.టీం గెలుపు తథ్యమైంది".

ఆవిధంగా ధ్యాన్‌చంద్ యునైటెడ్ ప్రావిన్సిస్ టీం ఇంటర్ - ప్రావిన్సియల్ టోర్నమెంట్ గెలుపుకు ప్రధానకారకుడయ్యాడు. తన అద్భుతమైన హాకీ స్టిక్ విన్యాసంతో మొదటి సారిగా జాతీయ స్థాయిలో ప్రజల మన్నలను పొందాడు. ఈ టోర్నీలో సెంటర్ ఫ్వార్వర్డ్ ప్లేయర్‌గా బాగా రాణించి ఒలంపిక్ సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. తర్వాత ఒలంపిక్ సెలక్టర్లు అదే స్థానం నుంచి ఆమ్‌స్టర్‌డ్యామ్ ఒలంపిక్స్‌లో ఆడుటకు సరైన వ్యక్తిగా ధ్యాన్‌చంద్‌ను ఎన్నిక చేశారు.

## 10. 1928 ఆమ్‌స్టర్‌డ్యామ్ ఒలంపిక్స్

భారతదేశంలో నూతనంగా ఏర్పడిన భారతీయ హాకీ సమాఖ్య యొక్క చొరవతో బెంగాల్ హాకీ సమాఖ్య సహకారంతో మొట్టమొదటి సారిగా భారతహాకీ టీం బ్రిటీష్ ఇండియా హాకీ టీంగా 1928 సంవత్సరములో ఆమ్‌స్టర్‌డ్యామ్ నందు జరుగు ఒలంపిక్స్‌లో పాల్గొనుటకు బ్రిటీష్ వారి నుండి అనుమతి పొందింది. వెంటనే జాతీయ ఇంటర్ ప్రావిన్సియల్ టోర్నమెంట్‌ను నిర్వహించింది. ఈ టోర్నీలో బాగా అడిన వారిలో నుంచి ఒలంపిక్స్ టీంను ఎంపిక చేశారు. మొదట ఆర్థిక సమస్యల వలన భారతీయ హాకీ సమాఖ్య పదకొండు మంది హాకీ క్రీడాకారులనే ఒలంపిక్స్

పంపదలచింది. తర్వాత అతి కష్టం మీద ధనాన్ని సేకరించి 13 మంతి క్రీడాకారులను పంపించుకోగలగింది. కనీసం కావలసినంత మంది క్రీడాకారులను పంపించుకోలేని స్థితిలో భారత హాకీ సమాఖ్య బ్రిటీష్ ఇండియా కాలంలో వుండేది.

ఆమ్‌స్టర్ డామ్ ఒలంపిక్స్‌కు వెళ్ళే ముందు ఒలంపిక్స్‌కు ఎన్నికైన బ్రిటిష్ ఇండియా హాకీ టీమ్ ముంబయ్ హాకీ టీం మధ్య ట్రయల్ మ్యాచ్ జరిగింది. ఇందులో 3-2 గోల్స్‌తో ఒలిపింక్స్ పంపే హాకీ టీం ఓడిపోయినది. ఇందులో ధ్యాన్‌చంద్ స్వయంగా రెండు గోల్స్ చేసినా ఫలితం లేకుండా పోయినది. ప్రజలందరూ హేళనగా "ఇక్కడే ఓడిపోయిన ఈ ఒలిపింక్ టీం ఒలింపిక్స్‌లో పతకాలు సాధిస్తుందట" అని పెదవి విరిచారు. ధనం దండగ, ఆమ్‌స్టర్ డాంకు పంపకపోవడమే మంచిదని విమర్శించారు.

1928 మార్చి 10న కైసర్-ఇ-హింద్ షిప్‌లో ఆమ్‌స్టర్ డామ్ ఒలింపిక్స్‌కు బయలుదేరుతున్న భారత జట్టుకు ముగ్గరంటే ముగ్గరు మాత్రమే వీడ్కోలు తెలుపుటకు వచ్చారు. వారు భారతీయ హాకీ సమాఖ్య ప్రెసిడెంటు, వైస్-ప్రెసిడెంటు, మరియు ఒక వార్తాపత్రిక జర్నలిస్టు. ఒలిపింక్స్ వెళ్ళేటప్పుడు కేవలం ముగ్గురి వీడుకోలుతో బయలుదేరినా, వచ్చేటప్పుడు మాత్రం స్వర్ణ పతకముతో అశేష భారతీయ ప్రజల స్వాగత సత్కారాలు అందుకోవాలని దృఢంగా నిశ్చయించుకున్నాడు ధ్యాన్‌చంద్. దాదాపు 20 రోజుల సముద్ర ప్రయాణం అనంతరం లండన్ చేరిన భారత ఒలంపిక్స్ టీం ఇంగ్లాండ్‌తో పదకొండు హాకీ మ్యాచ్‌లను ఆడింది. ఇందులో భారత్ తొమ్మిది మ్యాచ్‌లను గెలువగా ఒక మ్యాచ్ డ్రా కాగా, మరొక మ్యాచ్‌లో మాత్రమే ఓడిపోయినది. దీనితో అప్పటికే రెండుసార్లు

ఒలింపిక్స్‌లో బంగారు పతకాలను గెలిచిన ఇంగ్లండ్ హాకీ టీం ఖంగుతిని చివరి నిముషములో చెప్పకుండానే ఒలపింక్స్ నుండి వైదొలగినది. దీనికి ప్రధాన కారణం తమచే పాలించబడుతున్న భారత్ చేతిలో ఒలంపిక్స్‌లో ఓడిపోతామన్న భయమే ప్రధాన కారణంగా కనిపిస్తుంది. ఈ మ్యాచ్‌లలో బాగా రాణించిన ధ్యాన్‌చంద్‌ను బ్రిటిష్ పత్రికలు హ్యూమన్ ఈల్ అని, హాకీ మాంత్రికుడని పొగిడాయి. ఒకానొక సందర్భములో బ్రిటిష్ రాణి మాట్లాడుతూ “నా గొడుగు ఇచ్చినా, అతను గోల్స్ చేయగల శక్తి సామర్థ్యాలు ఉన్నాయని ్చచెప్పారు”.

ఆమ్‌స్టర్ డాం ఒలంపిక్స్‌లో భాగంగా భారత హాకీ టీం మొదటి మ్యాచ్‌ను మే 17న ఆస్ట్రియాతో తలపడినది. ఇందులో ధ్యాన్‌చంద్ బాగా ఆడి నాలుగు గోల్స్ చేశాడు. భారత్ మొత్తం 5–0 గోల్స్‌తో ఆస్ట్రియాపై గెలిచినది. తరువాత మే 18న బెల్జియం టీంతో ఆడి భారత్ 9–0 గోల్స్‌తో సులభంగా గెలిచినది. తరువాత మ్యాచ్ డెన్‌మార్క్‌పై ఆడి 5–0 గోల్స్‌తో గెలిచి భారత్ సెమీ ఫైనల్స్‌కు వెళ్లింది. సెమిఫైనల్స్‌లో భారత్ స్విట్జర్‌ల్యాండ్‌ను 6–0 గోల్స్‌తో ఓడించి ఫైనల్‌కు అర్హత సాధించినది.

ఒలింపిక్స్ హాకీ ఫైనల్ మ్యాచ్ హాలండ్‌తో మే 26 న జరిగినది. స్టేడియం దాదాపు 50 వేల మంది హోంటీం ప్రోత్సాహం గల ప్రేక్షకులతో నిండి ఉన్నది. ధ్యాన్‌చంద్ 103 డిగ్రీల చలి జ్వలముతో ఒకవైపు ఒణకుతూ ఉన్నాడు. ధ్యాన్‌చంద్ ఆడితే గాని భారత్ గెలిచేలా లేదు. అప్పుడు భారత్ హాకీటీం మేనేజర్ ఎ.బి. రోసర్ “డూ ఆర్ డై” నినాదంతో భారత జట్టును ఉత్సాహపరిచాడు.ధ్యాన్‌చంద్ వృత్తిరీత్యా సైనికుడు కావడం,

యుద్ధములో దేశ గౌరవ, ప్రతిష్ఠల కొరకు యుద్ధభుమిలో పోరాడడమే కాని వెన్నుచూపడం ఉండకూడదని, ప్రస్తుతం యుద్ధభూమి లాంటి క్రీడా భూమిలో కూడా ధ్యాన్‌చంద్ వీపరీతమైన చలి జ్వరాన్ని లెక్కచేయకుండా ఫైనల్ ఆడి గెలుపు సాధించాలని నిశ్చయించుకున్నాడు.

ఫైనల్ మ్యాచ్ ప్రారంభమైన కొద్దిసేపటికే సెంటర్–ఫార్వర్డ్‌లో వున్న ధ్యాన్‌చంద్ అద్భుతమైన గోల్‌ను వేసి భారత టీంను ఉత్సాహపరిచాడు. మరి కొద్దిసేపటిలో భారత్ రెండవ గోల్ చేసింది. తరువాత ధ్యాన్‌చంద్ మరొక గోల్ వేసి భారత్ 3–0 గోల్స్‌తో హాకీలో భారత్ మొట్టమొదటి ఒలింపిక్ స్వర్ణ పతకం గెలిచేలా చేశాడు. ఈ మొత్తం ఒలింపిక్స్ టోర్నమెంటులో భారత్ హాకీ టీం గోల్ కీపర్ రిచర్డ్ అలెన్ ప్రత్యుర్థులు ఒక గోల్ కూడా చేయకుండా చేసి రికార్డు సృష్టించాడు.

ఆమ్‌స్టర్ డామ్ ఒలింపిక్స్ నందు భారత హాకీ టీం సాధించిన విజయాన్ని వ్రాస్తూ ఒక దినపత్రిక "ధ్యాన్‌చంద్ ఫైనల్ మ్యాచ్‌లో ఎన్ని గోల్స్ చేశాడు అనేది ముఖ్యం కాదని, అతడు ఆ గోల్స్‌ను తీవ్ర చలి జ్వరంతో ఉండి కూడా ఆడి ఎలా చేశాడు అన్నది చాలా ప్రధానమైనది" అని పేర్కొన్నది. ఇంకొక దినపత్రిక "ఇది మామూలు హాకీ మ్యాచ్ కానేకాదు హాకీమాంత్రికుడు అయిన ధ్యాన్‌చంద్ తన మంత్రదండము లాంటి హాకీస్టిక్‌తో ఆడి గెలిపించినది. అందుకే అతను అసలు సిసలు హాకీ మాంత్రికుడు" అని పొగిడినది.

భారత హాకీ టీం ఒలింపిక్స్ నందు స్వర్ణ పతకం సాధించిందన్న విషయాన్ని తెలుసుకున్న భారత దేశ ప్రజలు ధ్యాన్‌చంద్ ఆట తీరును వేయునోళ్ల పొగిడారు. ఈ విజయంతో భారత్‌లో ఒలంపిక్ ఉద్యమం ఊపిరిపోసుకోవడానికి, తరువాత కాలములో హాకీ జాతీయ క్రీడగా అభివృద్ధి


## 1928 Amsterdam Olympics

| Medal | Country | P | W | D | L | F | A |
|---|---|---|---|---|---|---|---|
| Gold | India | 5 | 5 | 0 | 0 | 29 | 0 |
| Silver | Netherlands | 4 | 2 | 1 | 1 | 8 | 5 |
| Bronze | Germany | 4 | 3 | 0 | 1 | 11 | 3 |








1928 ఒలింపిక్స్‌లో మెడల్ ప్రధానం సమయంలో ధ్యాన చంద్ ఫోటో మరియు ధ్యాన్ చంద్‌కి ఇవ్వబడిన ఐడెంటిటి కార్డు

**Members of the 1928 Indian Olympic Team :**

Jaipal Singh (captain) (from London)
Broome Eric Pinniger (vice captain) (Punjab)
Shaukat Ali (Bengal)
Richard J. Allen (goalkeeper) (Bengal)
Dhyan Chand (United Provinces)
Maurice A. Gateley (Delhi)
William James Goodsir-Cullen (United Provinces)
Leslie C. Hammond (United Provinces)
Feroze Khan (Punjab)
George E. Marthins (United Provinces)
Rex A. O. Norris (Central Provinces)
Nawab of Pataudi (from London)
Michael E. Rocque (Central Provinces)
Frederick S. Seaman (United Provinces)
Kher Singh (Punjab)
Syed M. Yusuf (from London)
A. R. Rosser (manager) (Bengal)



**1928 అమ్‌స్టర్ డాం ఒలింపిక్స్‌లో విజృంభించి ఆడుతున్న ధ్యాన్ చంద్**



1928 అమ్స్టర్డాం ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత్ హాకీ జట్టులో ధ్యాన్ చంద్

చెందడానికి తోడ్పడినది. ధ్యాన్‌చంద్ భావించినట్టుగానే ఆమ్‌స్టర్ డామ్ నుండి స్వర్ణ పతకముతో భారత్‌కు తిరిగివచ్చిన భారతీయ హాకి టీంకు స్వదేశంలో ఘనస్వాగతం లభించినది. గెలుపుకు ప్రధాన కారకుడైన ధ్యాన్‌చంద్ పేరు దేశమంతా మారుమ్రోగింది. బ్రిటిష్ పాలనలో వున్న భారతీయులకు భారత దేశములో తమ జెండాను ఎగురవేయడానికి అధికారము లేనప్పటికీ ఒలింపిక్స్‌లో యావత్ ప్రపంచ ప్రజలు చూస్తుండగా "ఇండియన్ యూనియన్ జండా"ను ఎగురవేసిన ఘనత భారత హాకీ టీంది. అందుకే మనము ధ్యాన్‌చంద్‌ను "భారతీయ క్రీడా స్వాతంత్ర్య సమరయోధుడు" గా పేర్కొనవచ్చును.

## 11. 1932 లాస్ ఎంజెల్స్ ఒలింపిక్స్

1932వ సం॥లో లాస్ ఏంజెల్స్ నగరములో జరగనున్న ఒలింపిక్స్‌కు భారతీయ హాకీ టీంను పంపాలని భారత హాకీ సమాఖ్య నిర్ణయించినది. ఇంతకుముందు లాగా ఇంటర్-ప్రావిన్సియల్ టోర్నమెంటును నిర్వహించి ఒలింపిక్స్ పంపే టీంను ఎన్నుకోదలచింది. ఆ సమయములో ధ్యాన్‌చంద్ ఆర్మీలో ఉద్యోగరీత్యా వజిరిస్తాన్ అనే సరిహద్దు ప్రాంతములో బ్రిటిష్ ఇండియా సైన్యములో పని చేస్తున్నాడు. ఈ టోర్నీలో పాల్గొనుటకు ధ్యాన్‌చంద్‌కు శెలవులు ఇవ్వమని భారతీయ హాకీ సమాఖ్య కోరిన కోరికను ఆర్మీ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు తిరస్కరించినది. దీనితో ఖంగుతిన్న భారతీయ హాకీ సమాఖ్య ధ్యాన్‌చంద్ ప్రతిభను గుర్తించి నేరుగా లాస్‌ఎంజెల్స్ ఒలింపిక్స్ టీంలోనికి స్థానం కల్పించింది.

లాస్ ఏంజెల్స్‌కు హాకీ టీం ను పంపాలనుకున్న భారత హాకీ సమాఖ్యకు ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టాయి. అయినా సరే హాకీ టీంను ఒలింపిక్స్‌కు పంపదలచింది. దీనికి మహాత్మాగాంధీ మాట

సహాయాన్ని అర్థించతలచింది. అప్పట్లో దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుడుగా పేరొందిన మహాత్మాగాంధీ ఒక మాట చెపితే ప్రజల నుంచి విరాళాలను పొందవచ్చునని భారత హాకి సమాఖ్య భావించినది. అయితే మహాత్మాగాంధీ అప్పటికే తాను స్వతంత్ర్య పోరాటంలో నిండా మునిగి ఉండడం వలన హాకీ ఆట గురించి తెలియక పోవటంతో "వాట్ ఈజ్ హాకీ" అని తిరుగు ప్రశ్న గాంధీ వేయడంతో సమాఖ్య చేసేది లేక గాంధీ గారి మాట సహాయాన్ని విరమించుకోంది.

దీనితో దిక్కుతోచని భారత హాకీ సమాఖ్య అప్పటికి మంచి ఆదరణలో వున్న బెంగాల్ హాకీ సమాఖ్యను కలిసి ఆర్థిక సమస్య విషయాన్ని తెలిపింది. సెక్రెటరీ పంకజ్ గుప్తా గార్లు అనేక కష్టాల కోర్చి అతి కష్టం మీద పంజాబ్ నేషనల్ బ్యాంకు ద్వారా షరతులతో కూడిన ఋణమును పొందేటట్లు చేశారు. అదికూడా బ్యాంకు వారు క్రీడాకారులు పోనూ, రానూ ఖర్చులకు మాత్రమే ఇచ్చేటందుకు ఒప్పుకున్నారు. బ్యాంకు షరతుల ప్రకారం ఒలంపిక్స్‌లో పాల్గొనే టీం ఋణం చెల్లించేటందుకు వీలుగా అనేక బెన్‌ఫిట్ మ్యాచ్‌లను విధిగా ఆడాలి. ఆ విధంగా వచ్చిన ధనముతో భారత్‌కు వచ్చిన వెంటనే అప్పు చెల్లించాలని షరతులను విధించినది. ఆ షరతులను అంగీకరించిన భారత హాకీ సమాఖ్య బ్యాంక్ ఋణంతో లాస్ ఏంజెల్స్‌కు ఒలింపిక్ టీంను పంపింది.


లాస్ ఏంజెల్స్‌కు బయలుదేరిన భారత్ హాకీ టీం జేబు ఖర్చులకు గాను దారి మధ్యలో శ్రీలంకతోనూ, సింగపూర్‌తోనూ, హాంకాంగ్‌లతో బెన్‌ఫిట్ హాకీ మ్యాచ్‌లు ఆడి, గెలిచి రోజువారీ ఖర్చులకు సంపాదించుకుంది. 1932, జులై 30వ తేదిన అమెరికాలోని లాస్‌ఏంజెల్స్ నగరములో ఒలింపిక్స్ అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఒలింపిక్స్‌లో భాగంగా భారత్ ఆగష్టు 4వ తేదిన జపాన్‌తో ఆడి 11–1 గోల్స్ తేడాతో గెలిచినది. ఈ మ్యాచ్‌లో ధ్యాన్‌చంద్ 4 గోల్స్ చేస్తే, ధ్యాన్ చంద్ తమ్ముడు రూప్ సింగ్ 3 గోల్స్ చేశారు.


# 1932 Los Angeles Olympics

| Medal | Country | P | W | D | L | F | A |
|---|---|---|---|---|---|---|---|
| Gold | India | 2 | 2 | 0 | 0 | 35 | 2 |
| Silver | Japan | 2 | 1 | 0 | 1 | 10 | 13 |
| Bronze | USA | 2 | 0 | 0 | 2 | 3 | 33 |










1932 కాలిఫోర్నియా ఒలింపిక్స్‌కు (జులై 30 నుండి ఆగష్టు 14) ఆహ్వాన ప్రకటన మరియు రిపోర్ట్



1932 ఒలింపిక్స లో పాల్గోన్న భారతీయ హాకీ
జట్టులో ధ్యాన్‌చంద్



**లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ ప్రారంభ దృశ్యం**



1932 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ ఫైనల్‌లో అమెరికాతో తలపడుతున్న భారత్ హాకీ టీంలోని ధ్యాన్ చంద్ , ఈ మ్యాచ్‌లో 24–1 గోల్స్‌తేడాతో గెలిచి భారత్ ప్రపంచ రికార్డ్ నెలకొల్పింది.

**Members of the 1932 Indian Olympic Team :**


Lal Shah Bokhari (Captain)
Richard J. Allen (goalkeeper)
Syed Mohammed Jafar
Mohammed Aslam
Frank Brewin
Richard J. Carr
Dhyan Chand
Leslie C. Hammond
Arthur C. Hind
Masud Minhas
Broome Eric Pinniger
Gurmeet Singh Kullar
Roop Singh
Carlyle C. Tapsell
William Sullivan

## 1932 Tour statistics

| Category | Value |
|---|---|
| Total Matches | 37 |
| Goals For | 338 |
| Goals Against | 34 |

### Goal Scorers

Dhyan Chand - 133
Roop Singh - 94
Gurmit Singh - 55
R. J. Carr - 29
S. M. Jaffar - 18
Eric Pinniger - 5
Masud Minhas - 3
Sullivan - 1



భారతీమ హాకీ టీం కెప్టన్ లాల్ బొకారి మరియు సభ్యులు 1932
ఒలింపిక్ మెడల్స్‌ను పొందుతన్నప్పటి చిత్రం



1932 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్‌సలో హాకీ ట్విన్స్‌గా
కీర్తించబడిన ధ్యాన్‌చంద్ మరియు రూప్‌సింగ్




1932 లో లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో ధ్యాన్ చంద్
పొందిన గోల్డ్ మెడల్ సర్టిఫికెట్‌తో ఆయన
కుమాకుడు వీరేందర్ సింగ్

ఆగష్టు 11వ తేదిన ఒలపింక్స్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ హాకి టీం అమెరికాతో తలపడింది.  ఆ రోజు వెలువడిన పత్రికలు అమెరికా హాకీ టీంను గురించి వ్రాస్తూ "భారత హాకీ టీం క్రీడాకారులు అమెరికాతో ఎడమ చేతితో ఆడినా కూడా గెలుస్తారని, గెలవకుండా చెయ్యాలంటే అమెరికా హాకీ టీం స్నోబూట్లు వేసుకోవలసి వస్తుందని" స్వంత అమెరికా టీంను గురించి పేలవంగా వ్రాశారు.  అది నిజమే అయినది.  ఫైనల్ మ్యాచ్ మొదటి అర్ధ భాగములో భారత హాకీ టీం క్రీడాకారులు ముఖ్యంగా ధ్యాన్‌చంద్ మరియు అతని తమ్ముడు రూప్‌సింగ్‌లు చెలరేగి ఆడి ఏకంగా 10 గోల్స్ చేశారు.  తరువాత అర్ధ భాగములో అదే ఆట తీరును భారత్ కొనసాగించినది.  దీనితో 24-1 గోల్స్‌తో అమెరికాను ఓడించి ప్రపంచ రికార్డును నెలకొల్పింది.  ఈ గెలుపుతో రెండవసారి వరుసగా భారత్‌కు హాకీలో ఒలంపిక్స్ నందు స్వర్ణ పతకము లభించినది.

ఒలంపిక్స్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ చేసిన మొత్తం 24 గోల్స్‌లో ధ్యాన్‌చంద్ 8 గోల్స్ చేస్తే, తన సొంత తమ్ముడు రూప్‌సింగ్ 10 గోల్స్ చేశాడు. ఒలింపిక్స్‌లో మొత్తం మీద భారత్ 35 గోల్స్ చేస్తే అందులో ధ్యాన్‌చంద్ మరియు రూప్‌సింగ్‌లు కలసి 25 గోల్స్ వేసి ప్రజల దృష్టిని ఆకర్షించారు. వీళ్ళను గురించి ఒక అమెరికా దినపత్రిక రాస్తూ " వీళ్ళిద్దరూ హాకీట్విన్స్ లాంటి వాళ్ళని పొగిడింది" మరొక పత్రిక ఇంకొక అడుగు ముందుకేసి  "ధ్యాన్‌చంద్ పాములను ఆడించే వాడుగా, హాకీస్టిక్‌ను పాముగా చిత్రించిన "కార్టున్" ను ప్రచురించింది. మరొక పత్రిక "భారత టీం తూర్పు టైకూన్ వాయుగుండంలా వచ్చి అమెరికా హాకీటీంను తన వరదలతో ముంచెత్తి, ముంచేసింది" అని వ్రాసింది. అప్పటి భారత్ బ్రిటిష్ వైస్రాయ్ భారత్ హాకీ టీం శుభాకాంక్షలు తెలుపుతూ సందేశాన్ని పంపాడు.

ఒలంపిక్స్ అనంతరం భారత్‌కు వచ్చేటప్పుడు దారి మధ్యలో భారత హాకీ టీం బ్యాంక్ ఋణం తీర్చుటకై అనేక అమెరికా సిటీలతో, యూరోప్ దేశాలతో బెనిఫిట్ మ్యాచ్‌లు ఆడి గెలిచింది. భారత్ మొత్తం 37 మ్యాచ్‌లు ఆడి 34 మ్యాచ్‌లను గెలిచింది. మొత్తం 335 గోల్స్ చేసింది. ఇందులో ధ్యాన్‌చంద్ 133 గోల్స్ చేశాడు. తరువాత భారత్‌కు వచ్చిన ధ్యాన్‌చంద్ స్వస్థలమైన ఝాన్సిలో మంచి ఘనస్వాగతము లభించింది.

## 12. 1936 బెర్లిన్ ఒలింపిక్స్‌లో కెప్టెన్ గా ధ్యాన్‌చంద్

ఆర్మీస్పోర్ట్ ్స కంట్రోల్ బోర్డు 1932 లాస్ ఏంజెల్స్ ఒలంపిక్స్ సమయంలో మాదిరిగానే ధ్యాన్‌చంద్‌ను 1936 ఇంటర్ -ప్రావిన్సియల్ టోర్నమెంట్‌లో పాల్గొనుటకు శెలవులు మంజూరును తిరస్కరించింది. దీనితో ఈ సారి భారతీయ హాకీ సమాఖ్య టోర్నమెంట్‌లో పాల్గొని బాగా ఆడిన వారినే ఒలంపిక్స్‌కు పంపుతామని ఖచ్చితంగా తెలియజేసింది. దీనితో ఆర్మీనందు సెలవులు మంజూరు కాని ధ్యాన్‌చంద్ బెర్లిన్ ఒలంపిక్స్‌పై ఆశలు వదలుకొన్నాడు. టోర్నమెంట్ అనంతరం ధ్యాన్‌చంద్ టోర్నిలో పాల్గొనకపోవడం వలన ఒలంపిక్స్ టీం నుంచి పేరును తొలగించారు. ఈ విషయం వార్త పత్రికలు ప్రచురించడముతో ప్రజల నుండి పెద్ద ఎత్తున తీవ్ర వ్యతిరేకత వ్యక్తమయ్యింది. ధ్యాన్‌చంద్‌ను ఒలంపిక్ టీంలో స్థానాన్ని తప్పక కల్పించాలని ప్రజలు కోరారు. దీనితో భారతీయ హాకీ సమాఖ్య మరోసారి ఆర్మీ కంట్రోల్ బోర్డును ధ్యాన్‌చంద్‌కు బెర్లిన్ ఒలింపిక్స్‌కు వెళ్ళేందుకు వీలుగా శెలవులు మంజూరుకై అభ్యర్థించింది. ధ్యాన్‌చంద్‌కు గల ప్రజల మద్దతు తెలుసుకొన్న ఆర్మీవారు సెలవులు మంజూరు చేసారు. దీనితో కొద్దిరోజులలో ఒలంపిక్స్ బయలుదేరి పోవుతున్న టీంతో అదృష్టవశాత్తు చేరుకున్నాడు.

అయితే, ఒలంపిక్స్‌లో పాల్గొనే భారత హాకీటీం కెప్టెన్ పదవి ఇంకా అప్పటికి సందిగ్ధంగానే వుంది. ఎవరిని నియమించాలనే విషయం కష్టంగానే మారింది. చివరికి భారత హాకీ సమాఖ్య ప్రెసిడెంట్ కున్వర్ సర్ జగదీష్ ప్రసాద్ గారు ధ్యాన్‌చంద్‌ను కెప్టెన్‌గా ఎన్నుకొన్నారు. ఈ బెర్లిన్ ఒలంపిక్స్‌కు గోల్ కీపర్ రిచర్డ్ అలెన్ మూడవసారిగా, తన స్వంత తమ్ముడు రూపిసింగ్ రెండవ సారిగా తనతో పాటు ఎన్నికయ్యారు. ఈ సందర్భములో రూప్‌సింగ్ రెండవసారిగా తనతో పాటు ఎన్నికయ్యారు. ఈ సందర్భములో రూప్‌సింగ్ తన వద్ద రోజువారి ఖర్చులకు సరిపడ ధనం లేదని, బట్టలు కూడా సరియైనవి లేవని కాబట్టి నేను బెర్లిన్ ఒలంపిక్స్ రానని, ధ్యాన్‌చంద్ చెప్పాడు. దీనితో ధ్యాన్‌చంద్ వినయంతో మందలించి ఇలాంటి చిన్న చిన్న విషయములకు భాదపడవద్దని, దేశానికి పేరు, ప్రతిష్టలు సాధించే పనికి మనము వెళ్ళుతున్నామని, నీకు కావలసిన ధనం, బట్టలు నేను సర్దుబాటు చేస్తానని రూప్‌సింగ్‌ను సముదాయించే దేశభక్తిని నూరిపోశాడు. కొద్దిరోజుల్లో బెర్లిన్ ఒలంపిక్స్ బయలుదేరేతున్న సమయంలోనే ధ్యాన్‌చంద్‌కు జానకీదేవితో వివాహం జరిగింది. కాళ్ళపారాణి ఆరకముందే భారతేదశమనకు, కీర్తి ప్రతిష్టలు తీసుకురావడం కొరకు బెర్లిన్ బయలుదేరాడు.

బెర్లిన్ ఒలంపిక్స్ వెళ్ళేముందు ట్రయల్ మ్యాచ్ ఒలంపిక్స్ హాకీ టీంకు మరియు ఢిల్లీ హాకీటీంకు మధ్య జరిగింది. ఇందులో 4-1 గోల్స్ తేడాతో బెర్లిన్ ఒలంపిక్స్‌టీం దారుణంగా ఓడిపోయింది. దీనితో ధ్యాన్‌చంద్ ఆశ్చర్యానికి లోనై నేను కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న ఈ ఒలంపిక్స్‌లో గెలుస్తుందో లేదో అనే సందిగ్ధంలో పడ్డాడు. ఎలాగైనా ఒలంపిక్స్‌లో గెలిచి భారత్‌కు మూడవసారి తన కెప్టెన్సీ సారధ్యంలో స్వర్ణపతకాన్ని తీసుకురావాలని దృడంగా నిశ్చయించుకున్నాడు.

కెప్టెన్ ధ్యాన్‌చంద్ బెర్లిన్ వెళ్లేముందు తన టీంను తను పనిచేస్తున్న పంజాబ్ రెజిమెంట్ గ్రౌండ్‌లో బాగా ప్రాక్టీసు చేయించాడు. 1936 జూన్ 27న బెర్లిన్ ఒలంపిక్స్‌కు భారత్ హాకీ టీం బయలుదేరింది. దారిపొడుగునా సరియైన సమాయానికి నీళ్ళు, ఆహారంలేక సరిపడా ధనం లేక, సరియైన రవాణా సౌకర్యాలు లేక చాలా అవస్థలు పడింది. చివరికి జులై 13వ తేదీన బెర్లిన్‌లో అడుగుపెట్టింది.

బెర్లిన్‌లో సాయంత్రము అడుగుపెట్టిన భారతీయ హాకీ టీంకు అంతర్జాతీయ హాకీ సమాఖ్య మరియు బెర్లిన్ ఒలంపిక్స్ నిర్వహాకులు బ్రిటీష్ జాతీయ గీతాన్ని ఆలపించి ఘనస్వాగతాన్ని పిలికారు. అప్పట్లో భారతదేశం బ్రిటీష్ పాలనలో వుండటం వలన అన్ని చోట్ల బ్రిటీష్ జాతీయగీతం, మరియు బ్రిటీష్ ఇండియా జెండాను ఎగురవేసేవారు. ఎక్కడ కూడా కాంగ్రెస్ త్రివర్ణపతాకము ఎగరవేసేందుకు అధికారము వుండేదికాదు. తరువాత నిర్వహకులు బెర్లిన్‌కు 20 కిలో మీటర్ల దూరంలో వున్న ఇల్‌బింగ్‌లో ఒలంపిక్ క్రీడా గ్రామము నందు అత్యంత ఆధునీకరణ సౌకర్యాలను కల్పించారు.

జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్ బెర్లిన్‌లో జరుగు ఒలంపిక్స్ ద్వారా తమ దేశ ఆధిక్యతను, అధికారాన్ని ప్రపంచానికి తెలిసేలా వుండాలని ఒలంపిక్ క్రీడాప్రాంగణాలను, క్రీడా గ్రామమును ఎంతో చక్కగా అత్యంత ఆధునీకంగా ఏర్పాటు చేశారు. ఆరోజుల్లో జర్మనీలో ఎక్కడ చూసిన స్వస్తిక్ గుర్తులు, హిట్లర్ జిందాబాద్ అంటూ గట్టిగా వినిపించే లౌడు స్పీకర్ల శబ్దాలతో బెర్లిన్ నగరమంతా మారుమ్రోగుతుండేది. జర్మనీలో అడుగు పెట్టిన విదేశీక్రీడాకారులకు ఈ హంగామా అంత చూసి ఖంగుతినేవారు. జర్మన్‌లు అనేక రకాల క్రీడాంశములో పాల్గొని పతకాలను సాధించే విధంగా ఆతిథ్య దేశం సిద్ధం అయ్యింది.

భారతీయ హాకీ టీం ఒలంపిక్స్‌కు ముందు జర్మనీ టీంతో బెర్లిన్‌లో ప్రాక్టీస్ మ్యాచ్‌ను ఆడింది. ఇందులో భారత్ 4–1 గోల్స్ తేడాతో ఘోరంగా ఓడిపోయింది. దీనితో జర్మన్ హాకీ టీంకు మరింత ఆత్మస్థైర్యం పెరిగినట్లయింది. ఖచ్చితంగా స్వర్ణపతకం గెలుస్తామనే ధీమాతో జర్మన్‌టీంలో కనిపించేది. నిరాశ పడిన భారతహాకీ టీంకు ఒలంపిక్స్ బాగా ఆడాలని నిరుత్సాహపడవద్దని ధ్యాన్‌చంద్ సూచించారు.

బెర్లిన్ ఒలింపిక్స్‌లో భాగంగా మొదటి మ్యాచ్‌ని హంగేరితో ఆడిన భారత్ 4–0 గోల్స్‌తో గెలిచింది. తరువాత అమెరికాపై 7–0 గోల్స్‌తో, జపాన్‌పై 9–0 గోల్స్‌తో భారత హాకీ టీం గెలపొంది సెమీ ఫైనల్స్‌లో ఫ్రాన్స్‌తో తలపడింది. ఇందులో 10–0 గోల్స్‌తో భారత్ భారీ విజయాన్ని సాధించి ఫైనల్‌కి వెళ్ళింది. ఇందులో ధ్యాన్‌చంద్ స్వయంగా నాలుగు అద్భుతమైన గోల్స్ చేశాడు.

ఆశ్చర్యంతో ధ్యాన్‌చంద్ ఆటను తిలకించసాగారు. అద్భుత ఆట తీరును ప్రదర్శించుతున్న ధ్యాన్‌చంద్‌ను జర్మన్ నియంత కళ్లు ఆర్పకుండా ఆశ్చర్యంగా, అనుమానంగా చూస్తూండిపోయారు. ఇతని హాకీస్టిక్‌లో ఏదో మంత్రము, మహత్యం, అయస్కాంతములాంటిది వున్నట్లుందని భావించాడు. కావున ధ్యాన్‌చంద్‌కు వేరే హాకీస్టిక్ ఇచ్చి ఆడమని ఆజ్ఞాపించాడు. ఆ తరువాత కొద్ది నిముషాలలోనే ధ్యాన్‌చంద్ మరో రెండు గోల్స్ చేశాడు. మ్యాచ్ చివరి నిమిషాలలో ధ్యాన్‌చంద్ ఆటతీరును, అద్భుత నైపుణ్యాల్ని, చూసి తట్టుకోలేక అసహనంతో, కోపంతో స్టేడియం నుంచి వెళ్లిపోతూ 'ఆ కెప్టెన్ ధ్యాన్‌చంద్‌ను రేపు నా ఛాంబర్‌లో కలువమని నా మాటగా చెప్పండి' అని ఆర్మీ అధికారులకు ఆర్డరు వేసి హిట్లర్ స్టేడియం నుండి బయటకు వెళ్లిపోయాడు. తరువాత ఆట ముగిసేసరికి భారత్

ఏకంగా 8–1 గోల్స్‌తో జర్మనీని చిత్తుగా ఓడించింది. ఇందులో ధ్యాన్‌చంద్ మొత్తం నాలుగు గోల్స్ చేశాడు. దీనితో ధ్యాన్‌చంద్ పేరు బెర్లిన్ నగరం అంతా మారుమ్రోగింది. అక్కడి జర్మన్ ప్రజలు ధ్యాన్‌చంద్‌ను చూడటం కొరకు, ఆటోగ్రాఫ్‌కు, ఫోటోలకై తండోపతండాలుగా ఎగబడ్డారు. ఈ విజయంతో భారత్ పరుసగా మూడవసారి ఒలింపిక్స్‌లో బంగారు పతకం పొందింది. భారతీయ జెండా విజయగర్వంతో రెపరెపలాడింది. జర్మన్ ప్రేక్షకులు నివ్వెరపోయారు. ధ్యాన్‌చంద్ కన్న కల నెరవేరింది.

జర్మనీ ఫైనల్‌లో గెలుపుతో బాగా సంతోషంగా వున్న ధ్యాన్‌చంద్‌కు జర్మన్ నియంత ఆడాల్ఫ్ హిట్లర్ తనను స్వయంగా కలవాలని పిలుపు అందడంతో కంగారుపడ్డాడు. ఆ రోజు రాత్రంతా ధ్యాన్‌చంద్‌కు నిద్రపట్టలేదు, సరిగా భోజనం కూడా చేయలేదు. తన దేశాన్ని ఓడించిన తనను కోపంతో పిట్లర్ కాల్చేస్తాడేమో అని భయపడ్డాడు. తరువాత రోజు భయంతో హిట్లర్ ఛాంబర్‌కు వెళ్ళిన ధ్యాన్‌చంద్‌కు ఆశ్చర్యంగా హిట్లర్ తన సీటులో నుంచి లేచి “వెల్‌కమ్ కెప్టెన్ ధ్యాన్‌చంద్” అంటూ లోపలికి ఆహ్వానించాడు.

“థ్యాంక్యూ, గుడ్ మార్నింగ్ సార్” అంటూ బెరుకుగా లోపలికి నడిచాడు ధ్యాన్‌చంద్.

“ప్లీజ్, కూర్చోండి’ అంటూ ఎదురుగా వున్న కూర్చొని ధ్యాన్‌చంద్‌కు చూపిస్తూ తన సీట్లో గంభీరంగా నవ్వుతూ కూర్చున్నాడు హిట్లర్.

“థ్యాంక్యూ సార్”, అంటూ హిట్లర్ ఎదురుగా కూర్చున్నాడు ధ్యాన్‌చంద్.

‘మీ ఆట తీరు చాలా అద్భుతం , నిజంగా నాకు చాలా ఆశ్చర్యం కలిగింది. వట్టి కాళ్ళతో మీరు అన్ని గోల్స్ వేశారంటే .... రియల్లీ యు ఆర్ గ్రేట్ ప్లేయర్” అంటూ పొగిడాడు.

తనను కోపంతో కాల్చేస్తాడేమోననుకున్న హిట్లర్ ఇలా తనని పొగడటంతో మనస్సు కాస్త ప్రశాంతమయ్యింది ధ్యాన్‌చంద్‌కి. హమ్మయ్య అని మనస్సులో అనుకున్నాడు.

హిట్లర్ మళ్లీ కల్పించుకుంటూ 'మీరు భారత్‌లో ఏమి చేస్తుంటారు' నేను ఆర్మీలో నాయక్‌ని... సార్' అన్నాడు వినయంగా ధ్యాన్‌చంద్. అవునా! సంతోషం' అంటూ ఆలోచనలో పడ్డాడు హిట్లర్...తరువాత 'నీవు మా దేశం తరపున ఆడితే... అదే మా దేశానికి వస్తే నేను నీకు ఆర్మీలో మంచి అత్యున్నత పదవిని మా ఆర్మీలో కల్పిస్తాను తమరు ఏమంటారు – అంటూ ధ్యాన్‌చంద్ తప్పకుండా ఒప్పుకుంటాడనే నమ్మకంతో స్వయంగా కాఫీ కప్పును ధ్యాన్‌చంద్ చేతికి అందించాడు.

"మీకు మంచి జీతం అందిస్తాను" మళ్ళీ అన్నాడు హిట్లర్ ధ్యాన్‌చంద్‌ను చూస్తూ. "సార్, నాకు నా భారతదేశం తరపున ఆడటం గర్వంగా ఉంటుంది. దయచేసి నన్ను మన్నించండి" అంటూ వినయంగా హిట్లర్ ప్రతిపాదనను తిరస్కరించాడు ధ్యాన్‌చంద్.

'నీకు దేశభక్తి చాలా ఎక్కువ అనుకుంటా' అనుకుంటూ హిట్లర్ ధ్యాన్ చంద్‌తో హృదయ పూర్వ కంగా మాట్లాడి అభి నందనలు తెలి పాడు. ఈ విధంగా చరిత్రలో ఒక క్రీడా కారుడు తో హిట్లర్ ప్రత్యేకంగా కలవడం ధ్యాన్‌చంద్ గారికే దక్కింది.



జర్మని నియంత అడాల్ఫ్ హిట్లర్



1936లో బెర్లిన్ ఒలింపిక్ స్టేడియం



1936లో బెర్లిన్ ఒలింపిక్స్ చేరుకున్న భారత్ హాకీ టీంకు ఘన స్వాగతం తెలుపుతున్న జర్మన్ అధికారులు

# 1936 Berlin Olympics

| Medal | Country | P | W | D | L | F | A |
|---|---|---|---|---|---|---|---|
| Gold | India | 5 | 5 | 0 | 0 | 38 | 1 |
| Silver | Germany | 4 | 3 | 0 | 1 | 14 | 9 |
| Bronze | Netherlands | 4 | 3 | 0 | 1 | 13 | 1 |









## Members of the 1936 Indian Olympic Team:

Dhyan Chand (captain)
Richard J. Allen (goalkeeper)
Ali Iqtidar Shah Dara
Lionel C. Emmett
Paul Peter Fernandes
Joseph Galibardy
Earnest John Goodsir-Cullen
Mohammed Hussain
Syed Mohammed Jafar
Ahsan Mohammed Khan
Ahmed Sher Khan
Mirza Nasir-ud-din Masud
Cyril J. Mitchie
Babu Narsoo Nimal
Joseph Philips
Shabban Shahab-ud-din
Gurcharan Singh Garewal
Roop Singh
Carlyle C. Tapsell

## Olympic Tour Statistics

| Player | Pre-Olympics | Olympics | Post-Olympics |
|---|---|---|---|
| S. M. Jaffar | 2 | 3 | 11 |
| Emmett | 6 | - | 12 |
| Ahmad Sher Khan | - | - | 5 |
| Tapsell | - | 4 | 3 |
| Cullen | - | 1 | 2 |
| Peter Fernandes | - | 2 | 5 |
| Shahabuddin | - | 2 | 2 |
| Roop Singh | 6 | 11 | 33 |
| Dhyan Chand | 11 | 11 | 37 |
| A. I. S. Dara | - | 4 | - |
| **TOTAL** | **25** | **38** | **110** |




1936 బెర్లిన్ ఒలింపిక్స్ పాల్గొన్న భారతీయ హాకీ టీంలో కెప్టన్‌గా ధ్యాన్ చంద్



1936 బెర్లిన్ ఒలింపిక్స్ సెమిఫైనల్‌లో ఫ్రాన్స్‌పై ధ్యాన్ చంద్ వీరవిహారం చేస్తున్న దృశ్యం



1936 బెర్లిన్ ఒలింపిక్స్ ఫైనల్‌లో ధ్యాన్ చంద్ క్లాసిక్ షాట్

## 13. జాతీయ హాకీ టోర్నమెంట్లలో ధ్యాన్‌చంద్ ః

మొట్టమొదటిసారిగా ఆమ్‌స్టర్ డామ్ ఒలింపిక్స్‌కు పంపే జట్టు ఎంపికకై నిర్దేశించిన ఇంటర్ ప్రావిన్సియల్ టోర్నమెంట్‌లో ఆడి ధ్యాన్‌చంద్ జాతీయ క్రీడా పోటీల్లోకికి ప్రవేశించాడు. ఈ టోర్నమెంట్ ఫైనల్‌లో రాజపుతన టీంపై మొదటి మూడు నిమిషాలలోనే రెండు గోల్స్ చేసి గెలుపుకు దోహదపడ్డాడు. తరువాత 1933 సంవత్సరములో తన స్వంత క్లబ్ అయిన ఝాన్సీ హీరోస్‌తో కలసి అప్పట్లో హాకీలో జాతీయ స్థాయి ఖ్యాతిని పొందిన బీయింగ్‌టన్ కప్‌ను గెలుపొందేలా చేశాడు. అదే సంవత్సరములో లక్ష్మీబిలియాన్ కప్‌ను కూడా గెలుపొందారు. తరువాత ఆ రోజులలో బాంబేకి చెందిన ప్రముఖ హాకీ టోర్నమెంట్ అయిన అగాఖాన్‌కప్ టోర్నీలో సమయం లేక కొన్ని మ్యాచ్‌లను మాత్రమే అద్భుతంగా ఆడాడు.

1948వ సం॥లో ఒలింపిక్ టీంతో కలిసి రెస్ట్ ఆఫ్ ఇండియా తరపున ఆడిన ధ్యాన్‌చంద్ అత్యంత అద్భుతంగా గోల్ చేశాడు. ఈ మ్యాచ్‌లో ఒలింపిక్ హాకీ టీం 2–1 గోల్స్‌తో అతి కష్టం మీద గెలిచేలా చేశాడు. ధ్యాన్‌చంద్ చివరిసారిగా 1949లో బెంగాల్ హాకీ అసోషియేషన్‌తో రెస్ట్ ఆఫ్ ఇండియా తరపున ఆడి డ్రాతో తన రిటర్మెంట్‌ను ప్రకటించాడు. ఈ మ్యాచ్ తన హాకీ కెరీర్‌లో చివరిదిగా ధ్యాన్‌చంద్ ప్రకటించాడు.




మొదటి ఇంటర్ ప్రావిన్సియల్ టోర్నమెంట్‌లో ధ్యాన్‌చంద్


## 14. అంతర్జాతీయ హాకీ పర్యటనలలో :

ధ్యాన్‌చంద్ తన క్రీడా జీవితంలో రెండుసార్లు న్యూజిలాండ్ పర్యటనకు, ఒకసారి ఈస్ట్ ఆఫ్రికా పర్యటనలో పాల్గొన్నాడు. మొట్టమొదటిసారిగా 1926 సం॥లో భారత్ ఆర్మీ టీం న్యూజిలాండ్ పర్యటనలో పాల్గొన్నాడు. ఈ పర్యటనలో ధ్యాన్‌చంద్ ఆడిన 21 మ్యాచ్‌లలో వంద గోల్స్ చేసి అంతర్జాతీయ హాకీ క్రీడాకారుడుగా పేరుపొందాడు. తరువాత భారత హాకీ టీం రెండవసారి 1935 సం॥లో న్యూజిలాండ్ పర్యటనలో పాల్గొంది. ఈ టూర్‌లో ధ్యాన్‌చంద్ ఏకంగా 201 గోల్స్ చేసి అందర్ని ఆశ్చర్యచకితులను చేశాడు. ఆ సమయములో అంతర్జాతీయ క్రికెట్ క్రీడాకారుడైన డాన్‌బ్రాడ్‌మన్ గారు ధ్యాన్‌చంద్ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూసి ధ్యాన్‌చంద్ క్రికెట్‌లో పరుగులు చేసినంత తేలికగా హాకీలో గోల్స్ వేస్తున్నాడని' ప్రశంసించాడు.

1948వ సం॥లో ఆసియన్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఈస్ట్ ఆఫ్రికా వారు తమ దేశంలో భారత హాకీ టీం పర్యటన చేయవలసినది ఉత్తరం రాసింది. అయితే పర్యటనకు పంపే భారత హాకీటీంలో ధ్యాన్‌చంద్ వుంటేనే పర్యటన చేయమని, లేదంటే పర్యటనకు రావలసిన అవసరం లేదని ఖచ్చితంగా తన ఉత్తరంలో తెలిపింది. ఈ టూర్‌లో పాల్గొన్న 43 సంవత్సరాల ధ్యాన్‌చంద్ రిటైర్మెంట్ వయస్సులో కూడా 22 మ్యాచ్‌లు ఆడి 61 గోల్స్ చేసి తన ప్రతిభను ఈస్ట్ ఆఫ్రికా ప్రజలకు చూపించాడు.



1935 సం॥లో ఆస్ట్రేలియా, న్యాజిలాండ్ టూర్‌కు ముందు హాకీ అభిమానులతో ధ్యాన్ చంద్ మరియు రూప్‌సింగ్



1935 న్యాజిలాండ్ టూర్ సందర్భంగా అభిమానులకు అటోగ్రాఫ్ ఇస్తున్న ధ్యాన్‌చంద్

## ప్రముఖ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మెన్ ధ్యాన్ చంద్ ఆటతీరుపై ప్రశాంసా జల్లులు





"You score goals like runs in cricket," the legendary cricketer Sir Don Bradman had said to Dhyan Chand. So impressed was he by his style after watching him play at Adelaide in 1935



1948 ఈస్ట్ ఆఫ్రికా టూర్‌లో పాల్గొన్న భారతీయ జట్టు లో ధ్యాన్ చంద్

# ఈస్ట్ ఆఫ్రికా టూర్‌లో ధ్యాన్ చంద్ ప్రతిభ

| **Player** | **Games Played** | **Goals Scored** |
|---|---|---|
| Digvijay Singh | 22 | 70 |
| **Lt. Dhyan Chand** | **22** | **61** |
| Pat A. Jansen | 21 | 56 |
| A. Shakoor | 17 | 40 |
| Kishan Lal | 17 | 16 |
| R. J. Carr | 14 | 14 |
| Gurbachan Singh | 14 | 11 |
| Rajagopal | 18 | 6 |
| Manna Singh | 19 | 5 |
| R. S. Gentle | 25 | 4 |
| Keshav Dutt | 20 | 2 |
| Maxie Vaz | 22 | - |
| B. Kapoor | 20 | - |
| Walter D’Souza | 26 | - |
| Leo Pinto | 12 | - |
| R. Francis | 16 | - |



1948 ఈస్ట్ ఆఫ్రికా టూర్‌లో ధ్యాన్ చంద్

# 15. ఆర్మీలో మేజర్ హోదా పొందడం

1922 సం॥లో ఢిల్లీలోని బ్రాహ్మణ రెజిమెంట్ నందు సాధారణ సిపాయిగా తన ఉద్యోగపర్వాన్ని ప్రారంభించిన ధ్యాన్‌చంద్‌నకు 1927వ సం॥లో 'లాన్స్-నాయక్' హోదా అందుకున్నారు. ఆ పదవిని న్యూజిలాండ్ హాకీ పర్యటనలో అద్భుత ప్రతిభకు మెచ్చి అందజేశారు. 1932 సం॥లో లాస్ ఎంజెల్స్ ఒలింపిక్స్‌కు వెళ్ళే సమయములో "నాయక్" హోదాను పొందాడు. తరువాత 1938 సం॥లో "జమేదార్"గాను, 1942 సం॥లో సుబేదారుగాను, 1943 సం॥లో "లెఫ్టనెంట్"గాను, 1948 సం॥లో స్వతంత్ర భారత దేశంలో "కెప్టెన్" హోదాను పొందాడు. తరువాత 1956 సం॥లో "మేజర్" హోదాను పొందాడు. ధ్యాన్‌చంద్ తాను చేపట్టిన మిలటరీ వృత్తి యందు అత్యున్నత హోదా అయిన "మేజర్" పదవిలో మంచి పేరుతో 1956 సం॥లో పదవీ విరమణ పొందాడు. ధ్యాన్‌చంద్ ఇటు వృత్తిపరంగా సిపాయి స్థాయి నుండి మేజర్ స్థాయికి, అటు ప్రవృత్తి అయిన హాకీలో సాధారణ ఆర్మీ హాకీ క్రీడాకారుడిగా నుండి అంతర్జాతీయ ప్రముఖ హాకీ క్రీడాకారుడిగా, ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్‌గా ఎదిగాడు.



# 16. పాటియాలో హాకీ చీఫ్ కోచ్‌గా ధ్యాన్ చంద్

1956 సం॥లో పదవి విరమణ పొందిన తరువాత పాటియాలలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ నందు "డిప్లొమా ఇన్ కోచింగ్" కోర్సును పూర్తి చేశాడు. తరువాత చాలా కొద్ది కాలం పాటు అక్కడే హాకీ క్రీడకు చీఫ్ కోచ్‌గా పనిచేశాడు. స్వతహాగా ధ్యాన్‌చంద్ చాలా తక్కువ మాట్లాడే తత్వం కలిగి వుండటం వలన కోచ్ ఉద్యోగంలో తృప్తి కలుగక పదవి నుండి విరమించుకున్నాడు.







ధ్యాన్‌చంద్, తన కుమారుడు మరియు ప్రముఖ హాకీ క్రీడాకారుడు అయిన అశోక్ కుమార్ తోవున్న అరుదైన ఫొటో.

# 17.ధ్యాన్‌చంద్ వ్యక్తిగత అభిప్రాయాలు

1. మరవలేని మ్యాచ్‌లు : తన హాకీ కెరీర్‌లో రెండు మ్యాచ్‌లు మరచిపోలేనివిగా పేర్కొన్నారు. అవి ఒకటి 1933వ సం॥పు బీయింగ్‌కప్ ఫైనల్ మ్యాచ్, రెండవది బెర్లిన్ ఒలంపిక్స్‌లో జర్మనీతో జరిగిన ప్రాక్టీసు మ్యాచ్ నందు పొందన ఓటమి.

2. మంచి హాకీ జట్టు : భారతహాకీ జట్లలో 1928 నుండి 1948 వరకు పంపిన ఒలంపిక్ టీంలలో 1932 సంవత్సరపు జట్టు అత్యుత్తమమైనదిగా ధ్యాన్‌చంద్ అభిప్రాయపడ్డారు.

3. అత్యంత భాదకరమైన విషయం : బెర్లిన్ ఒలంపిక్స్‌లో మూడవసారి ఒలంపిక్ గోల్డ్‌మెడల్ పొంది భారతదేశానికి తిరిగి వచ్చిన తమకు, భారతేదశంలో ప్రజలు ఘనంగా స్వాగతము తెలుపుతారని ఆరంబ బొంబాయిలో దిగిన తమకు ఎటువంటి అభినందనలు తెలుపుటకు ప్రజలు రాకపోవడం.

4. ఇష్టమైన జ్ఞాపకం : తాను 1936వ సంవత్సరపు బెర్లిన్ ఒలంపిక్స్‌కు కెప్టెన్‌గా ఎన్నుకోబడినాని తెలిసిన విషయం.

5. అత్యంత ఇష్టమైన క్రీడాకారుడు : తను 1935 సం॥లో అస్ట్రేలియా హాకీ టూర్‌లో ప్రపంచ ప్రఖ్యాత క్రికెట్ క్రీడాకారుడైన డాన్ బ్రాడ్‌మన్ నా ఆటతీరును చూసి “మీరు క్రికెట్‌లో పరుగులు చేసినట్లు హాకీలో గోల్స్ చేస్తున్నారంటు” స్వయంగా వచ్చి అభినందనలు తెలిపాడు. అప్పుడు ఇద్దరం కలసి పోటో తీసుకోవడం జరిగింది.

6. అర్ధం కాని విషయాలు :

1. చివరి నిమిషంలో ఇంగ్లండు హాకీటీం ఆమ్‌స్టర్‌డామ్ ఒలంపిక్స్ నందు పాల్గొనకపోవడం వెనుకగల ఆంతర్యం ఏమిటి?

2. 1928 ఆమ్‌స్టర్‌డామ్ ఒలంపిక్స్ నందు భారత హాకీ టీం కెప్టెన్‌గా వ్యవహిస్తున్న జయపాల్‌సింగ్ చెప్పపెట్టకుండానే సెమిఫైనల్, ఫైనల్‌లో ఆడకుండా ఏమైనట్లో?



1950 సం॥లో న్యూడిల్లీలో జనరల్ కరియప్పాతో మేజర్ ధ్యాన్‌చంద్ మరియు మేజర్ మున్నాసింగ్

# 18. ప్రభుత్వ గుర్తింపు మరియు ఆదరణ

ధ్యాన్‌చంద్ తన 22 ఏళ్ళ (1926-1948) హాకీ కెరీర్‌లో ప్రపంచములో ఏ హాకీ క్రీడాకారుడు చెయ్యలేనంతగా వెయ్యిగోల్స్ వేసి ప్రపంచ ఖ్యాతిని పొందాడు. ప్రపంచ పుట్‌బాల్‌కు పిలే ఎలానో, క్రికెట్‌కు డాన్ బ్రాడ్‌మన్ ఎలానో , హాకీకి ధ్యాన్‌చంద్ అలాంటివాడు. హాకీక్రీడకు విశేష సేవలు అందజేసిన ధ్యాన్‌చంద్‌కు భారతప్రభుత్వం 1956 సంవత్సరములో 'పద్మభూషణ్' అవార్డుతో సత్కరించింది. అలాగే ధ్యాన్‌చంద్ ప్రథమ వర్ధంతి సందర్భముగా 1980, డిసెంబరు4న భారతీయ పోస్టల్ శాఖ వారు తన ఫోటోతో తపాళ బిళ్ళను విడుదల చేసింది. 1994 సంవత్సరములో భారత ప్రభుత్వం ధ్యాన్‌చంద్ జయంతిని 'జాతీయ క్రీడా దినోత్సవం' గా ప్రతి సంవత్సరం ఆగష్ట్ 29న జరుపకోవాలని నిర్ణయించింది.

1952వ సంవత్సరములో స్పోర్ట్స్ అండ్ పాస్టైటైం, మద్రాస్ వారు ధ్యాన్‌చంద్ స్వీయచరిత్రను "ది గోల్" అనే పుస్తకం పేరున ప్రచురించారు. దీనినే హాకీ క్రీడాకారులు "హాకీ భగవద్గీతగా పేర్కొంటారు. వియన్నా దేశంలో ఒక స్పోర్ట్స్ క్లబ్ వారు ధ్యాన్‌చంద్‌కు హాకీ నందు గల నైపుణ్యానికి గుర్తుగా ధ్యాన్‌చంద్ శిలావిగ్రహాన్ని నాలుగు చేతులు, నాలుగు హాకీస్టిక్స్‌తో వున్నట్లు ఏర్పాటుచేశారు. అలాగే స్వస్థలమైన ఝాన్సిలోను, న్యూఢిల్లీలోను, ఆంధ్రప్రదేశ్‌లోని మెదక్ జిల్లాలో ధ్యాన్‌చంద్ శిలావిగ్రహాలను ఏర్పాటుచేశారు. అందుకే ధ్యాన్‌చంద్ పేరు భారతీయ క్రీడా చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించదగినది.

1980లో భారత తపాల శాఖ వారు ప్రత్యేకంగా ధ్యాన్ చంద్ పై విడుదల చేసిన తపాలా బిళ్ల







ధ్యాన్ చంద్ ను పరిచయం చేసుకొంటున్న ఇందిరా గాంధీ



# ధ్యాన్‌చంద్ నేషనల్ హాకీ స్టేడియం

ధ్యాన్‌చంద్ హాకీ క్రీడలో చూపిన విశేష కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం వారు న్యూఢిల్లీలోని నేషనల్ హాకీ స్టేడియంను "ధ్యాన్‌చంద్ నేషనల్ హాకీ స్టేడియంగా' మార్చారు. 1950లో కట్టుబడిన ఈ స్టేడియంలోరీ రెండు సింథటిక్ హాకీ కోర్టులు వున్నాయి. ఒకేసారి 25 వేల మంది ప్రేక్షకులు క్రీడలను తిలకించగల సామర్థ్యం కలదు. ఈ స్టేడియం 1951లో ఆసియా క్రీడలకు ఆతిధ్యం ఇచ్చింది. మరోసారి 2010లో జరగబోవు కామన్‌వెల్త్ క్రీడల హాకీ మ్యాచ్‌లు ఇందులో జరగనున్నాయి.



ధ్యాన్ చంద్ హాకీ స్టేడియం స్టేడియం, న్యూడిల్లీ

# ధ్యాన్‌చంద్ క్రీడా అవార్డులు

భారతప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధిశాఖ వారు 2002 సంవత్సరము నుండి క్రీడాకారులకు లైఫ్ టైం అచీవ్‌మెంట్ క్రింద ధ్యాన్‌చంద్ పేర మీద ధ్యాన్‌చంద్ క్రీడా అవార్డులను నెలకొల్పింది. ఈ అవార్డు క్రింద ఎంపికైన వారికి లక్షా యాభైవేల నగదును మరియు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ప్రతి సంవత్సరము జాతీయ క్రీడా దినోత్సవం రోజున ఇతర భారతీయ క్రీడా అవార్డులతో పాటు ధ్యాన్‌చంద్ క్రీడా అవార్డులను అందేజేస్తున్నారు.



ఝాన్సీలోని హీరోస్ గ్రౌండ్‌లో నెలకొల్పబడిన ధ్యాన్ చంద్ విగ్రహం

# 19. మరణం

క్యాన్సర్ వ్యాధితో భాదపడుతున్న ధ్యాన్‌చంద్ మరణానికి ముందు రోజుల్లో 1976 సంవత్సరంలో మాంట్రియల్ ఒలింపిక్స్‌లో భారత హాకీజట్టు అటు బంగారు పతకం సాధించలేకపోగా హీనంగా ఏడవస్థానంనకు దిగజారిపోవడము మానసికంగా ఎంతో కృంగదీసింది. అందుకే ధ్యాన్‌చంద్ ఒకసారి "నేను చనిపోతే అసలు భారతీయుల్లో ఒక్కరైనా కన్నీరు కారుస్తారా? నాకు అనుమానమే. ఇలాగేతై కొన్నాళ్ళకు భారత్‌లో హాకీ అనేదే కనుమరుగు అవుతుందేమో" అని తన అనుమానాన్ని వ్యక్తం చేశాడు. కాన్యర్ వ్యాధి చికిత్స కొరకు ఆల్‌ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సీస్, న్యూఢిల్లీలో జాయిన్ అయ్యారు. ధ్యాన్‌చంద్ గురించి తెలియని హాస్పిటల్ సిబ్బంది సాధారణ జనరల్ వార్డును కేటాయించారు. అది గమనించిన వార్తా పత్రిక విలేఖరి హాస్పిటల్ ఆయన పరిస్థితిని గురించి, ధ్యాన్‌చంద్ భారత్‌కు చేసిన సేవల గురించి, సాధించిన విజయాల గురించి సవివరంగా ప్రచురించాడు. అది చదివి విషయం తెలుసుకొన్న హాస్పిటల్ సిబ్బంది తమ తప్పును తెలుసుకొని తరువాత ధ్యాన్‌చంద్‌కు స్పెషల్ వార్డును కేటాయించారు. అప్పటికే పరిస్థితి విషమించింది. క్యాన్సర్ వ్యాధి తీవ్రం కావడంతో ధ్యాన్‌చంద్ కోమాలోకి వెళ్ళారు. కోమాలోనే చివరగా 1979 సంవత్సరము డిసెంబరు 3వ తేదీన తుది శ్వాసను వదిలాడు. దీనితో భారతీయ హాకీ అదిపురుషుడిని కోల్పోయింది. ఆయన అంత్యక్రియలు తన స్వస్థలమైన ఝాన్సిలోని హీరోస్ హాకీ గ్రౌండ్‌లో జరిగాయి. ధ్యాన్‌చంద్ స్మృతికి చిహ్నంగా అక్కడ శిలావిగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

# ధ్యాన్‌చంద్ కుటుంబము

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హాకీ క్రీడాకురుల వంశము

సుభేదార్ సుమేశ్వర్ సింగ్ దత్

(ధ్యాన్‌చంద్ తండ్రి : ఆర్మీలో హాకీ క్రీడాకారుడు)

మూల్‌సింగ్
మొదటి కుమారుడు

ధ్యాన్‌చంద్
రెండవ కుమారుడు
(1928, 1932, 1936
ఒలంపిక్ గోల్డ్‌మెడలిస్ట్

రూప్‌సింగ్
మూడవ కుమారుడు
(1932, 1936 ఒలింపిక్
గోల్డ్‌మెడలిస్ట్)

కుమారులు

1. బ్రిజ్ మోహన్
   (జాతీయ హాకీ ప్లేయర్)
2. సోహన్ సింగ్
   (హాకీ కోచ్)
3. రాజ్ కుమార్
   (అథ్లెట్)
4. అశోక్ కుమార్
   (అంతర్జాతీయ హాకీ ప్లేయర్)
5. యుమేష్ కుమార్
   (అంతర్జాతీయ హాకీ ప్లేయర్)
6. దేవేందర్ సింగ్
   (జాతీయ హాకీ ప్లేయర్)

న్యూఢిల్లీలోని ధ్యాన్ చంద్ విగ్రహం



చివరి రోజులలో ధ్యాన్ చంద్



ప్రపంచ ప్రఖ్యాత సెంటర్ ఫార్వర్డ్ హాకీ క్రీడాకారులు
ధ్యాన్ చంద్ మరియు బల్‌భీర్ సింగ్ సీనియర్





ఒలింపిక్స్ భారతీయ హాకీ టీం కెప్టన్‌లతో ధ్యాన్ చంద్

# ధ్యాన్ చంద్ ఆటతీరుపై పత్రికల ప్రశంసలు

Inter-Provincial tournament, 1928

*The Statesman* of Kolkata:

“The UP team was leading by three goals to one, and there was only a minute left for play. Hopeless as the situation looked, Punjab never gave up trying, and scored a goal to reduce the arrears to one. The spectators applauded the goal, but only half-heartedly, as if paying tribute to a plucky side who they thought were fighting in vain. Indeed, there did not seem to be time for another goal. But Feroze Khan, the Punjab centre-forward, shot away for the UP goal straight from the bully-off, went through the opposing defence and had the ball in the net before anyone quite realized what was happening.

The outstanding forward on the field was Dhyan Chand, the UP centre-forward, who is likely to be chosen for the Indian team that is to visit England and play in the Olympic Games in Amsterdam. Dhyan Chand, in addition to his brilliant stickwork, was the main spring of his side’s attack. The opposing centre-half, Eric Pinniger, was unable to hold Dhyan Chand in check, though he was very efficient when tackling the other attackers.

The crowd had been waiting for Dhyan Chand to get going, and presently they were rewarded. There came the period when Dhyan Chand demonstrated that as a centre-forward he has few equals. His dribbling was of the irresistible variety. He seemed to be able to pass opponent after opponent at will.”

“Dhyan Chand was giving judicious passes to his colleagues and Seaman, the outside-left, was playing a fine game. The close attention being paid to Dhyan Chand, although serving to keep that remarkable player more or less in confinement, weakened the watch on the remainder of the UP forward line. This flaw in the Punjab defence finally led to their undoing.

Dhyan Chand was playing the right game, being content to search for openings without trying to do too much on his own. He thus played a big part in the revival of his side’s attack in the second half.”

Inter-Provincial tournament, 1928 Final,

The Statesman of Kolkata:

“The United Provinces were the most impressive side of the five teams which have taken part in the tournament, and they fully deserved their success. UP won the final virtually in the first seven minutes when they scored two goals.

The UP forward line moved with precision and smoothness in all the matches, and that played a very big part in their success in the tournament. Dhyan Chand as the centre-forward, and Marthins, their inside-right, were particularly happy in their understanding of each other. Dhyan Chand attracted much attention by his clever stickwork. His penetrating runs and judicious passes seemed to assure for him a position in the team that is to take part in the Olympic Games.

Quite early in the game, it became evident that Dhyan Chand was again at his best. In combination with Marthins he took the ball away to the right and Marthins did well to give him a good pass. Quick as lightning, Dhyan Chand shot a goal. The ball struck one of the defenders’ stick and went into the net, giving goalkeeper Collie no chance. A goal within 3 minutes of the start was more than what the most optimistic of the UP supporters could expect. At the interval, UP led by three goals to nil.

On their part, Rajputana put every ounce of their efforts to score. The UP goal had more than one narrow escape, but they were deserving winners of a fine exhibition match. UP 3 - Rajputana 1.”

## హాకీ సమాఖ్య మహాత్మ గాంధీని సంప్రదించడం

There was one more attempt made by the IHF to raise funds, but unfortunately it did not materialise.

In those days the political atmosphere in the country was at a high pitch. Gandhiji was then in Simla, engaged in talks with Lord Irwin. Someone suggested that if Gandhiji gave his blessings to India’s participation in the Olympiad, and consent to an appeal issued in his name, the question of finance would be easily solved.

Mr. Charles Newham was then in Simla in a professional capacity as a journalist. The IHF entrusted Newham with the task of approaching the Mahatma. With great difficulty, Newham succeeded in meeting Gandhiji amidst his hectic political activities and explained his mission.

Gandhiji in his own characteristic way asked Newham, “What is hockey?” A crest-fallen Newham had to return home, his mission unsuccessful.

The Mahatma was so engrossed in political problems and in the freedom movement of our country, that he had little time to devote to things like cinema or hockey or cricket. I have no doubt that had Mr. Newham succeeded in his mission, more than enough money would have been available for the tour.

A local paper of Los Angeles wrote:1932

> “All the colour, glamour and pageantry of Rudyard Kipling’s India might well have found its incarnation in the personnel of the Indian hockey team, which is to represent the land of Mahatma Gandhi.
>
> So agile are the members of the team that they can run the full length of the hockey field, juggling a small wooden ball with the flat of a hockey stick.
>
> One who knows nothing of the rigours of hockey should take a warning here. Don’t get in the line of fire on a hockey field, for the hockey ball, driven by a forehand or a backhand, is almost as deadly and as accurate as a cannon ball.
>
> Should one doubt this, just let them watch the Indian players in their daily practice on the turf of the University.”

One Los Angeles paper commenting on the final observed: "The All-India field hockey team, which G. D. Sondhi had brought to Los Angeles to defend their 1928 title, was a typhoon out of the east, as it trampled under its feet and all but shoved out of the Olympic stadium the 11 representing the United States."

On July 17 we faced a German international side in a practice match. It was played in Berlin and we lost by one goal to four. As long as I live, I shall never forget this match or get over the shock of defeat which still rankles in me. Hitler's Germany had made great strides in their game.

*The Hindu's* Special Correspondent wrote, "The visitors played their first training match on Friday against a German Olympic team, and were badly beaten. The result of this match was not to be counted as it was a private match for the purposes of the Indian team's training. Nevertheless, it appeared to the Indian team that German hockey had improved immensely, and with no regular inside-right, and with Masud not playing in his usual form, it will be anybody's game if India meets Germany in the final. The members of the team were therefore insistent that an inside-right be flown in from India, and also Pinniger. This was the reason why an S. O. S. was sent to India."

**ధ్యాన్ చంద్ స్వీయచరిత్రలో పేర్కొన్న స్వంత అభిప్రాయాలు**

"Bombay received us at the Ballard Pier with only two of its representatives - Mr. Behram Doctor of the Bombay Hockey Association and Mr. Mukherjee of the Bombay Olympic Association. At the railway stations in Germany, we had to be escorted by cordons of volunteers for fear of being squeezed in by enthusiasts .... while in India, the land of our birth, we were welcomed by only two of her sons .... Rain came in big drops as we were landing as a benevolent gesture of welcome from the heavens, and also showing the citizens of Bombay the state of our feelings of being neglected."

In my opinion, of the four Olympic teams that India sent out (1928 - 1948) the best combination was that of 1932. Of course, I do not say for a moment that the 1932 team was composed of the best players, but as a team it was easily the best.

the best hockey team that India could raise during this period was:

- **Goalkeeper**: R. J. Allen (Bengal)
- **Backs**: C. Tapsell (Bengal), Ghazanfar (United Provinces)
- **Half-Backs**: R. Norris (Central Provinces), Eric Pinniger (Punjab), Joe Gallibardy (Bengal)
- **Forwards**: R. J. Carr (Bengal), A. I. S. Dara (Punjab), Dhyan Chand (Army), Roop Singh (United Provinces), S. M. Jaffar (Punjab)

"*To Captain Dhyan Chand from BHA in recognition of his unique services for the cause of world hockey*". I am taking the liberty of reproducing here what was written in a Kolkata daily:

> "Mr. Fletcher observed that this was the last occasion when Kolkata would have the pleasure of seeing one of India's most outstanding sportsman in action. Captain Dhyan Chand is acknowledged as the finest centre-forward the game has every seen. His outstanding skill and artistry are world famous, and there is little doubt that if a vote were to be taken, he would unanimously be elected as India's most popular sportsman.
>
> His success and brilliance on the field of play have never effected his quiet and friendly demeanour off it. He has been a great player and a captain and a great ambassador of this country in whatever part of the world he has travelled.
>
> When we sent a touring side to New Zealand in 1935, a photograph was taken in Australia of Captain Dhyan Chand and Donald Bradman, each of whom was described as supreme in his own particular game. What Don Bradman is to Australia and to world cricket, Dhyan Chand is to India and world hockey. Indeed his fame is worldwide, as hockey is known in many more countries and continents than cricket."

A charming farewell message was received from Georg Evers, president of the Deutsch Hockey Bund and the International Hockey Federation which said:

"You and your boys have done wonderfully to foster the game of hockey in our country. I hope that you will return to Indian with good impressions and with the same feeling of friendship to the German hockey players as we feel towards you ... Tell them how much we all admired the skill and artful performance of the perfect hockey they have shown us."

When he was selected for Olympic captaincy in 1936, Dhyan Chand was thrilled beyond measure. He said, "My selection for the first Olympic team in 1928 did not give any thrill because it was expected, but selection as captain for India was least expected by me."

## ధ్యాన్ చంద్ ఆటతీరుపై ప్రముఖుల ప్రశంసలు

Pakistani player Ali Iqditar Shah Dara praised him as the "one who employed the minimum of perspiration and the maximum of inspiration."

There was another incident when during a match one of the players, Dhyan Chand, passed the ball to K.D. Singh. Dhyan Chand then turned his back and walked away. When Singh later asked the reason for his strange behaviour he replied, "If you could not get a goal from that pass, you do not deserve to be on my team."

Once a seasoned rugby follower said after watching Dhyan Chand in motion during one of his New Zealand tours, "After watching his play, which involves such perfectly graceful and coherent movement, the game of rugby looks like many cows let looseon the field."

"No Dhyan Chand, no team please."

In Vienna a symbolic statue of the great player - with four arms and four sticks, as if declaring to the world that it was next to impossible for a mere mortal to stand up against Dhyan Chand - was built.

Rifaquat Ali, then a junior officer in the National Institute of Sports, Patiala, where Dhyan Chand worked as chief coach observed, “Hitler was so enamoured by the craftsmanship of the Indian ace that he invited the entire Indian team to dinner and offered the hockey wizard the title of Field Marshal if he migrated to Germany. He turned down the offer.”

Swami Jagan Nath , Coach NIS Patiala
“It is a pleasure to watch a man like Dhyan Chand performing fine eel-like movements, as quick and graceful as those of a leopard, and cleverly but wittingly dodging past his opponents.”

“You score goals like runs in cricket,” the legendary cricketer Sir Don Bradman had said to Dhyan Chand. So impressed was he by his style after watching him play at Adelaide in 1935

The Japanese suspected that his stick was made of glue; in fact Hitler even wanted to purchase his stick; an European player even broke his stick to see if there was any magnate inside; Hitler invited him to join his army... and so on. These stories are hard to prove but are fine indicators of his image.

## ధ్యాన్ చంద్ పై వెలుబడిన క్యారికేచర్‌లు





# 20. ధ్యాన్‌చంద్ జీవిత విశేషాల సూచిక

| | | |
|---|---|---|
| 1905 ఆగస్ట్ 29 | : | అలహాబాద్ నందు జననం |
| 1922 | : | ఆర్మీలో సిపాయిగా చేరడం |
| 1922-26 | : | ఆర్మీనందు హాకీ టోర్నమెంట్‌లలో పాల్గొన్నారు. |
| 1926, ఏప్రిల్ | : | న్యూజిలాండ్ హాకీ టూర్‌నందు పాల్గొని నూరు గోల్స్ చేశారు. |
| 1928, ఫిబ్రవరి 4 | : | మొదటిసారిగా జాతీయ స్థాయిలో హాకీ పోటీలలో పాల్గొన్నారు. |
| 1928 | : | ఆమ్‌స్టర్‌డామ్ ఒలింపిక్స్‌లో పాల్గొన్నారు. భారత్ హాకీ టీం మొదటి సారి ఒలంపిక్స్‌లో పాల్గొని స్వర్ణపతం గెల్చుకుంది. |
| 1932 | : | లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో పాల్గొన్నారు. భారత్ రెండవసారి హాకీలో స్వర్ణపతకం గెల్చుకుంది. |
| 1934, మార్చి 2 | : | వెస్టర్న్ అసియాటిక్ గేమ్స్‌లో హాకీటీంకు కెప్టెన్‌గా ఎన్నికయ్యాడు. |
| 1935 ఏప్రెల్ 13- సెప్టంబర్ 10 వరకు | : | రెండవసారి ఆస్ట్రేలియా,న్యూజిలాండ్ పర్యటనలో పాల్గొని 201 గోల్స్ చేశాడు. సబ్‌స్టిట్యూట్ కెప్టెన్‌గా వ్యవహరించారు. |

| | | |
|---|---|---|
| 1936 | ః | బెర్లిన్ ఒలింపిక్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించారు. భారత్ మూడవసారి స్వర్ణపతకం గెల్చుకుంది. |
| 1947-48 | ః | ఈస్ట్ ఆఫ్రికా హాకీ టూర్‌నకు కెప్టెన్‌గా వ్యవహరించారు. 22 మ్యాచ్‌లు ఆడి 61 గోల్స్ వేశాడు. |
| 1948 | ః | హాకీకి రిటైర్‌మెంట్ ప్రకటించాడు. |
| 1956 | ః | ఆర్మీనందు "మేజర్" హోదాలో పదవి విరమణ పొందారు. |
| 1956 | ః | భారత ప్రభుత్వం 'పద్మభూషణ్' అవార్డునిచ్చి సత్కరించింది. |
| 1979, డిసెంబర్ 3 | ః | కాన్సర్‌తో ఢిల్లీలో మరణం |
| 1980, డిసెంబర్ 4 | ః | మొదటి వర్ధంతి సందర్భముగా భారతీయ తపాలశాఖ వారు ధ్యాన్‌చంద్ స్మృతికి చిహ్నంగా తపాల బిళ్ళను విడుదల చేసింది. |
| 1994, ఆగష్టు 29 | ః | ధ్యాన్‌చంద్ జయంతిని "జాతీయ క్రీడాదినోత్సవం" గా ప్రభుత్వ గుర్తింపు. |
| 2002 | ః | క్రీడాకారులకు "ధ్యాన్‌చంద్ క్రీడా అవార్డులు" ప్రదానం చేయడం ప్రారంభం. |

# 21.ధ్యాన్ చంద్ క్రీడా అవార్డులు

ధ్యాన్ చంద్ హాకీలో సాధించిన ఘనతకు చిహ్నంగా భారత ప్రభుత్వ మానవ వనరుల అభివృద్ధిశాఖ వారు 2002 సంవత్సరం నుండి క్రీడాకారులకు లైఫ్ టైం అచీవ్ మెంట్ క్రింద ధ్యాన్ చంద్ పేరు మీద 'ధ్యాన్చంద్ క్రీడా అవార్డులను' నెలకొల్పింది. ఈ అవార్డు క్రింద ఎంపికైన వారికి లక్షా యాభైవేల నగదును మరియు ప్రశంసా పత్రాన్ని అందజేస్తారు. ప్రతి సంవత్సరం జాతీయ క్రీడా దినోత్సవం రోజున ఇతర భారతీయ క్రీడా అవార్డులతో పాటు భారతీయ ప్రెసిడెంట్ చేతుల మీదుగా క్రీడాకారులకు ఈ అవార్డులను అందజేస్తారు.




Kalam presenting Dhyan Chand Award 2002 to Ms. Aparna Ghosh for her lifetime achievement and contributions to the promotion of Basketball at a glittering ceremony at Rashtrapati Bhawan in New Delhi on August 29, 2002 (Thursday).

# ధ్యాన్ చంద్ క్రీడా అవార్డుల గ్రహీతలు

Athletics
2004 Brig. (Retd.) Labh Singh
2004 Sh. Mehendale Digamber Parshuram (PH)
2006 Shri Uday K. Prabhu
Basketball
2002 Ms Aparna Ghosh
2003 Shri Ram Kumar
Billiards and Snooker
2004 Manoj Kumar Kothari
2005 Shri Manoj Kumar Kothari
Boxing
2002 Shri Shahuraj V. Birajdar
Hockey
2002 Shri Ashok Diwan
2003 Shri Charles Cornelius
2003 Shri Dharm Singh Maan
2004 Sh. Hardyal Singh
2005 Shri Rajinder Singh
2006 Commander Nandy Singh
2007 Shri Varinder Singh
Kabaddi
2007 Shri Shamsher Singh
Rowing
2003 Ms. Smita Shirole Yadav
Volleyball
2003 Shri Om Prakash
Wrestling
2005 Shri Maruti Dnyanu Mane (Patil)
2006 Shri Harish Chandra M. Birajdar
2007 Shri Rajendra Singh

# ఒలింపిక్స్ నందు భారత హాకీ టీం
# పొందిన పతకాల పట్టిక

| సంవత్సరము | జరిగిన ప్రదేశము | పొందిన పతకం |
|---|---|---|
| 1928 | ఆమ్‌స్టర్‌డామ్ | స్వర్ణం |
| 1932 | లాస్ ఏంజెల్స్ | స్వర్ణం |
| 1936 | బెర్లిన్ | స్వర్ణం |
| 1948 | లండన్ | స్వర్ణం |
| 1952 | హెల్‌సింకీ | స్వర్ణం |
| 1956 | మెల్‌బోర్న్ | స్వర్ణం |
| 1960 | రోమ్ | రజతం |
| 1964 | టోక్యో | స్వర్ణం |
| 1968 | మెక్సికో | కాంస్యం |
| 1972 | మ్యునిచ్ | కాంస్యం |
| 1980 | మాస్కో | స్వర్ణం |



ధ్యాన్ చంద్ కుమారుడు అశోక్‌కుమార్
ప్రముఖ హాకీ క్రీడాకారుడు

# ఒలింపిక్స్‌లోభారత్‌కు బంగారు పతకాలను సాధించి పెట్టిన హాకీ జట్టులు

**1928 ఒలింపిక్స్ జట్టు**



**1952 ఒలింపిక్స్ జట్టు**



**1932 ఒలింపిక్స్ జట్టు**



**1956 ఒలింపిక్స్ జట్టు**



**1936 ఒలింపిక్స్ జట్టు**




**1964 ఒలింపిక్స్ జట్టు**




**1948 ఒలింపిక్స్ జట్టు**




**1980 ఒలింపిక్స్ జట్టు**

